ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -135 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 27 ఆగస్టు 2025

## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

### రైతులు,ప్రజలకు రుణాల విషయంలో
# తీరు మార్చుకోవాలి




## మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

**ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు**

**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు**

అమరావతి,**ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)** రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం..మిగతాది 2లో...

### క్లీన్ ఎనర్జీలో భారత్
# సరికొత్త శకం..

- ఇక మనమే గ్లోబల్ హబ్: ప్రధాని మోదీ
- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. 2లో...



### తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే
# నమ్మకం పోతుంది

**న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని : సుప్రీంకోర్టువ్యాఖ్య**

**మూడు నెలల్లో తీర్పు ఇవ్వకపోతే సీజే దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం**

**అప్పటికీ ఆలస్యమైతే కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచన**



2లో.

## మహా గణపతి.. నమో నమః

**నేడు వినాయక చవితి**

**వాడవాడలా కొలువుదీరేందుకు సిద్ధమైన గణనాథులు ఏర్పాట్లలో బిజీ బిజీ**

8లో.



### వాన్ పిక్ కు హైకోర్టులో
# ఎదురుదెబ్బ..
### పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు




అమరావతి,**ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)** రె ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వాన్ పిక్ కు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసింది. ఈ మేరకు జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో వాన్ పిక్ ప్రాజెక్టు పేరు కూడా ఉంది. దీనిపై వాన్ పిక్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. మిగతాది 2లో...

### ఎన్నికల తేదీని బీజేపీయే
# నిర్ణయిస్తుంది

**మరో 40 ఏండ్లపాటు ఎన్డీఏనే అధికారంలో ఉంటుందని అమిత్‌షా ఎలా తెలుసు**

**ఓటు వేసే హక్కును కోల్పోతే, రాజ్యాంగాన్ని రక్షించుకోలేం : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

పాట్నా: **ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)** రె గతంలో జరిగిన ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వాటి తేదీని ఎన్నికల కమిషన్ (ఈసీఐ)కు బదులు బీజేపీనే నిర్ణయిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి జరుగుతున్న యత్నాలపై ప్రధాని మోడీ, మిగతాది 2లో...



### తెలంగాణ పంచాయతీ ఎన్నికలు..
## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల




ఈ నెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల

29న జిల్లా స్థాయి, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం

సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల

2లో.

## అమల్లోకి టారిఫ్‌లు

- భారత పరిశ్రమలకు గడ్డుకాలమే
- యూఎస్‌తో చర్చల్లో మోడీ విఫలం
- తీవ్ర ఆందోళనలో ఎగుమతిదారులు




2లో.

## పాఠకులకు శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు

### సెలవు

**వినాయక చవితి సందర్భంగా నేడు పత్రిక కార్యాలయానికి సెలవు గురువారం సంచిక వెలువడదు**

పునర్దర్శనం శుక్రవారం



### ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు
# 14 రోజుల రిమాండ్

**అవినీతి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఐపీఎస్ సంజయ్ లొంగుబాటు**

**సెప్టెంబర్ 8 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**

**విజయవాడ జైలుకు తరలించిన పోలీసులు**



2లో.

## ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు
# 14 రోజుల రిమాండ్

**అమరావతి,ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**
ఫైర్ సేఫ్టీ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ విజయవాడలోని ఏసీబీ కోర్టులో ఈరోజు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆయన కోర్టు ముందు హాజరుకాగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 8 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల అనంతరం ఏసీబీ అధికారులు సంజయ్‌ను విజయవాడ జైలుకు తరలించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంజయ్ సీఐడీ చీఫ్‌గా పనిచేసినప్పుడు ఈ అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవగాహన కల్పించే కార్యక్రమాల కోసం ఫైర్ సేఫ్టీ పరికరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో, ప్రైవేటు సంస్థలతో కుమ్మక్కై రూ.1.19 కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సంజయ్ తొలుత ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ ఏడాది జనవరి 30న హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అయితే, హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయగా, సర్వోన్నత న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. మూడు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని, ఆ తర్వాతే సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఐపీఎస్ సంజయ్ ఇవాళ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.

## వాన్ పిక్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ..

**(మొదటి పేజి తరువాయి)**
సీబీఐ ఛార్జ్ షీట్ నుంచి తమ ప్రాజెక్టు పేరును తొలగించాలని పిటిషన్ దాఖలు చేసింది. 2022 జులైలో ఈ పిటిషన్ ను హైకోర్టు అనుమతిస్తూ సీబీఐకి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. వాన్ పిక్ పిటిషన్ ను మరోసారి పరిశీలించాలంటూ హైకోర్టుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఈ సూచనల మేరకు తాజాగా మంగళవారం సదరు పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. వాన్ పిక్ అభ్యర్థనను తోసిపుచ్చుతూ పిటిషన్ ను కొట్టివేసింది.

## తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే
# నమ్మకం పోతుంది

దేశంలోని పలు హైకోర్టులు తీర్పులు వెలువరించడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విచారణ ముగిసి, తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత నెలలు, సంవత్సరాల తరబడి వెలువరించకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు అత్యున్నత న్యాయస్థానం కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది.జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై ఏదైనా కేసులో తీర్పును రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ గడువులోగా తీర్పు రాకపోతే, సంబంధిత హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని, సంబంధిత బెంచ్‌ను రెండు వారాల్లోగా తీర్పు ఇవ్వాలని కోరాలని సూచించింది. ఆ గడువులోగా కూడా తీర్పు రాకపోతే, ఆ కేసును విచారణ కోసం మరో బెంచ్‌కు బదిలీ చేయాలని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.అలహాబాద్ హైకోర్టులో 2008 నాటి ఒక క్రిమినల్ అప్పీల్‌కు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో విచారణ ముగిసి ఏడాది కావస్తున్నా తీర్పు వెలువడకపోవడం "తీవ్ర దిగ్భ్రాంతికరం, ఆశ్చర్యకరం" అని ధర్మాసనం పేర్కొంది. చాలా హైకోర్టులలో తీర్పుల జాప్యంపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలకు సరైన యంత్రాంగం లేకపోవడం కూడా సమస్యను తీవ్రతరం చేస్తోందని అభిప్రాయపడింది.ప్రతి నెలా రిజర్వ్‌లో ఉండి, తీర్పు వెలువడని కేసుల జాబితాను రిజిస్ట్రార్ జనరల్స్ తప్పనిసరిగా చీఫ్ జస్టిస్‌కు అందించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. తమ తీర్పు ప్రతిని దేశంలోని అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌కు పంపి, ఈ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

### తెలంగాణ పంచాయతీ ఎన్నికలు..
## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) విడుదల చేసింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది.పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. ఈ నెల 29న జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. ఓటరు జాబితాపై ఈ నెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# అమల్లోకి టారిఫ్‌లు

న్యూఢిల్లీ : భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం టారిఫ్‌లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు అమల్లో ఉండగా.. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం అదనపు సుంకాలను మోపింది. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి అదనంగా 25 శాతం టారిఫ్‌లు విధిస్తూ.. ఆగస్టు 6న ఈ ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్ 14329పై ట్రంప్ సంతకం చేశారు. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ విడుదల చేసిన నోటీసుల్లో వెల్లడించింది. అమెరికా చర్యలు, అధిక సుంకాలను ఎదుర్కోవడంలో మోడీ సర్కార్ తీవ్ర విఫలమైనట్లు స్పష్టమవుతోంది. ట్రంప్ తొలుత విధించిన 25 శాతం సుంకాలే భారీగా ఉండగా.. మరో 25 శాతం పెంచడంతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అధిక సుంకాలతో టెక్స్‌టైల్స్, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, తోలు వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. అధిక సుంకాల నుంచి ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, పెట్రోలియం వంటి రంగాలు మినహాయించబడ్డాయి. అధిక టారిఫ్‌ల వల్ల జీడీపీపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఇది ఉద్యోగాల కల్పనను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని.. ముఖ్యంగా ఎగుమతి హబ్‌లలోఉద్యోగ రేట్ తీవ్రంగా తగ్గనుందని విశ్లేషిస్తున్నారు. టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, సీఫుడ్ వంటి రంగాల్లో భారత ఎగుమతులు 20-30 శాతం తగ్గొచ్చని నిపుణులు, ఏజెన్సీలు అంచనా వేశాయి. ఈ పరిణామాలు కార్పొరేట్ ఆదాయాలు, బ్యాంకులు, ఐటి కంపెనీలపై ఒత్తిడి పెంచనున్నాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో విత్త లోటు పెరగనుంది.

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)లకు శరఘాతంగా మారనున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) ఇటీవల పేర్కొంది. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఎంఎస్ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదని ఆ వర్గాల్లో కలవరం నెలకొంది. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. యూఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఈలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..




ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు.భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు.గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు.భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మారుతున్న కాలానుగుణంగా
# బ్యాంకర్లు మారాలి






**(మొదటి పేజి తరువాయి)** జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రొటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రొటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తేదీని బీజేపీయే నిర్ణయిస్తుంది

**(మొదటి పేజి తరువాయి)**
కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. 'ఓటరు అధికార యాత్ర'లో భాగంగా బీహార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం మరో 40 ఏండ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని.. ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఈ విధంగా ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లైనా అధికారంలో ఉండొచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేండ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కచ్చితంగా ఎన్నికల తేదీలను మారుస్తారని ఆరోపించారు. వీటిని ఎవరూ ప్రశ్నించకుండా, ఎన్ని అక్రమాలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్‌పై కేసు నమోదు చేయకుండా చట్టం తీసుకొచ్చారని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ కొత్త ఓటర్లు వచ్చారో అక్కడ బీజేపీ విజయం సాధించిందని అన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి ఎంత దూరమైనా వెళ్తుందన్నారు. ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదు..అది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. ఇప్పుడు మనం ఓటు హక్కును కోల్పోతే..రాజ్యాంగాన్ని ఎన్నటికీ రక్షించుకోలేమని తెలిపారు. " నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుతాను. ఈ ఓట్‌చోరీపై ఒక్క బీజేపీ నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దొంగ ఎప్పుడూ నిశబ్ధంగానే ఉంటాడు ఎందుకంటే దొంగతనం చేశానని అతడికి తెలుసు. రాజ్యాంగం లేకపోతే కనీసం రైతులు కూడా ఏం చేయలేరు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ త్రివర్ణ పతాకం ముందు సెల్యూట్ చేసేది కాదు. ఇప్పుడు చేస్తోంది కానీ, లోపల మాత్రం చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతోంది" అని రాహుల్ అన్నారు.



రాహుల్ పోరాటానికి బాసటగా సీఎం రేవంత్‌రెడ్డి..ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. బీహార్‌లో మంగళవారం జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో రేవంత్ రెడ్డి , ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), పొన్నం ప్రభాకర్ తదితరులు బీహార్‌లోని సుపాల్‌లో యాత్రలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులు వాహనంపై ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ప్రయాణమార్గంలో ప్రజలకు స్వాగతం పలుకుతూ చేతులు ఊపారు.

# రహదారుల విస్తరణ పనులు త్వరలో ప్రారంభం

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**-ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరగా అందించాలి**




**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 26(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలోని రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఉస్మానియా కళాశాల వద్ద విస్తరణ పనులు చేపట్టాల్సిన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కిడ్స్ వరల్డ్ కూడలి నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు మాస్టర్ ప్లాన్ (ఆర్డీపి-2) ప్రకారం రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరలో అందిస్తామని, మొత్తం 740 మీటర్ల పొడవున పనులు జరుగుతాయని, దాదాపు 183 యజమానుల ఆస్తులు ప్రభావితమవుతాయి. నగరాభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పరిహారం వీలైనంత త్వరగా అందిస్తామని కమిషనర్ తెలిపారు.
కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మధుగోపాల్, ఎం. అష్రఫక్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**
పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడి పుట్టినరోజును భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని స్కూల్ ఎ జి ఎం అన్వర్ భాష తెలిపారు. వినాయక చవితినీ పురస్కరించుకొని మంగళవారం స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. వేడుకలకు స్కూల్ ఎ జి ఎం ముఖ్యంగా హాజరై వినాయక చవితి పండగ విశిష్టతను వివరించారు. గణేశుడు జ్ఞానానికి, విజయానికి అధిపతిగా విద్యార్థులు భావిస్తారని, అందుకే పండుగను శ్రేయస్సు, సంపద కోసం జరుపుకుంటారన్నారు.ప్రతి ఇంటికి వినాయకుడి విగ్రహాన్ని తీసుకువచ్చి, పసుపు, కుంకుమ, పూలు, అక్షతలు, పండ్లు, మరియు ఉండ్రాళ్ళు వంటి పూజా సామాగ్రినీ సమర్పించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, రాధ పాల్గొన్నారు.




## మట్టి విగ్రహాలను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి....- అన్నారపు శేషిరెడ్డి.

**వెలుగోడు ఆగస్టు 26 రిపబ్లిక్ న్యూస్** పర్యావరణాన్ని కాపాడాలని శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త అన్నారపు శేషి రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ప్రధాన సెంటర్లో వెలుగోడు వాసవి ఆర్యవైశ్య ల ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నారపు శేషి రెడ్డి, వెలుగోడు సింగల్ విండో చైర్మన్ మండ్ల శంకర్ రెడ్డి లుపాల్గొని భక్తులకు మట్టి వినాయకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు ఇండ్లలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజ నిర్వహించుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్.ముల్లా అబ్దుల్ కలాం ,మహానంది ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగార్జున, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, వాసవి క్లబ్ అధ్యక్షుడు సంజీవరాయ ప్రసాద్, సాయి మెడికల్ స్టోర్ రాము, టి రవి మల్లికార్జున, బంకు శ్రీనివాసులు, లాలం జనార్ధన్, మల్లికార్జున, ప్రవీణ్ లతోపాటు ఆర్యవైశ్య సోదరులు భారీగా పాల్గొన్నారు.

# అదృష్టం ఉంటే ఐశ్వర్యవంతులవుతారు...

# కానీ మనసుంటే మదర్ తెరిసా కావచ్చు.

**రాయలసీమ శకుంతల**



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**
దేశానికి మదర్ తెరిసా చేసిన సేవలు అమోఘమని ఆమె అనాధలకు కుష్టి రోగులకు చేసిన సేవలు మరువలేనివని రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ శకుంతల అన్నారు. మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకొని మంగళవారం అశోక్ నగర్ దగ్గర ఉన్న పట్టణ నిరాశ్రయ వసతి గృహంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నిరాశ్రయులకు రాయలసీమ శకుంతల చీరలు పంపిణీ చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ.. మదర్ తెరిసా 1910 వ సంవత్సరము ఆగస్టు 26న యుగోస్లేవియా దేశంలో జన్మించిందన్నారు. ఆమె చిన్నతనంలోనే సేవా గుణం అలవర్చుకొని పేదలకు సేవ చేయాలని ఉన్నత ఆశయంతో కలకత్తా మురికి వాడల నుండి కుష్టి రోగులకు సేవ చేయడం ప్రారంభించారు. ఆమె పాట్నా వెళ్లి అక్కడ కుష్టి రోగులకు కట్లు కట్టడం,ఇంజక్షన్ చేయడం నేర్చుకున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో ఆమె తన జీవితాన్ని పేదలకు అంకితం చేసిన మహెూన్నతమైన వ్యక్తి అని తెరిసా సేవలను శకుంతల కొనియాడారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. అదృష్టం ఉంటే ఐశ్వర్యవంతులవుతారు కానీ మనసుంటే మదర్ తెరిసాలు కావచ్చు అన్ని ఆమె అన్నారు. 1997 లో కన్నుమూశారని అయినప్పటికీ ఆమె చేసిన సేవలు ప్రతి ఒక్కరి హృదయంలో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని శకుంతలఅన్నారు. ఆమెను స్మరిస్తూ సమాజం మానవత్వంతో ప్రజలకు కొంతవరకైనా సేవ చేసినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వసతి గృహంలోని నిరాశ్రయులు పాల్గొన్నారు..

## రహదారి విస్తరణకు ప్రభావితులు సహకరించాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య**

**-ఆస్తి కోల్పోయే యజమానులతో సమావేశం**




**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 26(రిపబ్లిక్ న్యూస్)**దనగర పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య కూడలి నుండి ఎస్-ఎస్ గార్డెన్స్ వరకు రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే ఆస్తి యజమానులు నగరాభివృద్ధికి సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య పిలుపునిచ్చారు. మంగళవారం చెక్‌పోస్ట్ సమీపంలోని సంతోషి ఫంక్షన్ హాల్లో 82 మంది ప్రభావిత ఆస్తి యజమానులతో జెసి, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. నగరానికి భవిష్యత్ రవాణా సౌకర్యాలు మెరుగుపడటానికి రహదారి విస్తరణ అత్యవసరమని, త్వరితగతిన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎవరూ నష్టపోకుండా, ఆస్తులు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్ల రూపంలో, భవనాలకు నగదు రూపంలో తగిన పరిహారం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరికి బాండ్లు అందజేశామని, త్వరలో మిగిలిన వారికి కూడా ఇస్తామన్నారు. మెరుగైన రవాణాకు, ట్రాఫిక్ నియంత్రణకు నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ మాట్లాడుతూ.. ప్రభావితుల్లో ఇప్పటికే ముగ్గురు బాధితులకు టిడిఆర్ బాండ్లు అందజేశామని, మరో 47 మందికి త్వరలో పంపిణీ చేసే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఒకేసారి ప్రభావితులందరూ సహకరిస్తే పరిహారం పంపిణీ త్వరగా పూర్తి చేసి, పనులను త్వరగా ప్రారంభించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ప్రజలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా వాసులు విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు, ఆటంకాలు తొలగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో సాగాలని కోరుకొంటున్నానన్నారు...పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించిన ఆయన, మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు..

## నేరం రుజువైనందున జీవిత ఖైదు

**ఓర్వకల్లు ప్రతినిధి,,**
**ఆగస్టు 26 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని నన్నూరు గ్రామం 2017 వ సంవత్సరం నన్నూరు గ్రామానికి చెందిన వ్యక్తి బోయ తోట శివ, సన్నాఫ్ రాముడు, అను వ్యక్తి ఒక వ్యక్తిని కత్తితో పొడిచి చంపినాడు సదరు బోయ తోట శివపై నేరం రుజువు అయినందుకు, పి డి జె కోర్ట్ కర్నూలు మెజిస్ట్రేట్ సదరు ముద్దాయికి బోయ తోట శివకు జీవిత ఖైదు శిక్షతోపాటు 5000 వేల రూపాయల నగదు జరిమానా శిక్ష వివరించడము అయినది అని ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ తెలియజేయడం జరిగింది



# గణేష్ మండలపాల వద్ద నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

**: సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి**

**నందికొట్కూరు, ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్) :**



వినాయక ఉత్సవాల నేపథ్యంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వ్యక్తులు పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని నందికొట్కూరు అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి విలేకరులతో ఈ మాట్లాడుతూ ప్రజలందరి పండగ సామరస్యంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. వినాయక మండపాన్ని ఏర్పాటు చేయవలసిన వ్యక్తులు ముందుగా ఒక “మిటీగా ఏర్పాటై ప్రత్యేక యాప్ లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకు ఎలాంటి ఫీజు ఉండదని తెలిపారు. సంబంధిత కమిటీ సభ్యులు మండపాన్ని ఎక్కడ ఏర్పాటు చేసు న్నారు. ఎన్ని రోజులు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఊరేగింపు చేస్తున్నారు. నిమజ్జనం చేస్తున్నారో, ఏ రూట్ లో ఊరేగింపు చేస్తున్నారో అన్ని విషయాలు పోలీసులకు తెలియజెయాలని అన్నారు. దరఖాస్తు చేసుకోగానే రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖల తో కలిసి తాము సందర్శించి సంబంధిత మండపాలకు అనుమతిస్తామని తెలిపారు. పబ్లిక్ స్థలంలో ఏర్పాటు చేస్తే ప్రభుత్వం నుంచి, అదే ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేస్తే సంబంధిత స్థలం యజమాని నుంచి అనుమతులు తీసు కోవాలని తెలిపారు. మండపాలు వద్ద హుండీలు ఏర్పాటు చేస్తే వాటి పూర్తి బాధ్యత కమిటీ సభ్యులే వహించాలని అన్నారు. విద్యుత్ సరఫరాకు, డీజే లకు అనుమతులు తీసుకోవాలని సూచించారు.

**ఊరేగింపుల పై ప్రత్యేక నిఘా....**

వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జరిగే ఊరేగింపులపై ప్రత్యేక నిఘా పెడుతున్నట్లు సీఐ తెలిపారు. ఒకే రూట్లో ఉన్న కొన్ని వార్డుల అన్నింటికీ ఒక కానిస్టేబుల్ బందో బస్తు నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రమంలో వార్డుల మధ్య ఘర్షణలకు తావు లేకుండా చూస్తామని తెలిపారు. అలాగే ఊరేగింపులు రాత్రి 9 నుంచి 10 గంటల మధ్యలో పూర్తిచేసి నిమజ్జ నాలు పూర్తి చేయాలని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి లౌడ్ స్పీకర్లు వినిపించినా వారిపై పోలీసు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతే కాకుండ ఊరేగింపుల్లో భాగంగా అశ్లీల నృత్యాలు, మద్యం సేవించి వీరంగం సృష్టించడానికి పాల్పడితే కేసుల నమోదు చేస్తామని చెప్పారు.

## నిర్ణీత ధరలకే యూరియా విక్రయించాలి



**మహానంది, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్):**
రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రమాదేవి హెచ్చరించారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని గఫారియా, దీప్తి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డిలతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం రసాయనిక, ఎరువులు, పురుగు మందులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు, గోడౌన్లు, పరిశీలించారు. ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ గోడౌన్ లో ఉన్న స్టాకు కు, స్టాక్ రిజిస్టర్ లో ఉన్న స్టాకు కు సమానంగా ఉండాలన్నారు. వారు మాట్లాడుతూ ఎవరైనా యూరియా, ఇతర ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే ఈసీ యాక్ట్ 1955 ప్రకారం 6%ఎ% కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమతులు లేని ఎరువులు మరియు పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. గోడౌన్లలో నిలువలు ఉంచుకొని రైతులకు ఇవ్వకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో జేజి బాబు, బసాపురం వీఆర్వో వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మండల సంయుక్త కార్యదర్శి మరియు కోశాధికారి ఎంపిక.




**గుత్తి ఆగస్టు 26(రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం తురకపల్లి గ్రామానికి చెందిన వ్యాపారవేతలు శంకర్ ని హనుమంత్ రెడ్డి ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి మండల సంయుక్త కార్యదర్శి గా శంకర్ ని మరియు కోశాధికారి గా హనుమంత్ రెడ్డిని నేషనల్ ప్రెసిడెంట్ హాజీ మహమ్మద్ ముజాహిద్, నేషనల్ చైర్మన్ షోయబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శంకర్, హనుమంత్ రెడ్డి లు మాట్లాడుతూ నా మీద నమ్మకాలతో మాకు గుత్తి మండల సంయుక్త కార్యదర్శి మరియు కోశాధికారి పదవులు ఇచ్చినందుకు ఎల్లప్పుడూ గుత్తి ప్రజలకు అందుబాటులో ఉండి మా దృష్టికి ఏదైనా సమస్య తీసుకుని వస్తే ఆ సమస్యను కచ్చితంగా పరిష్కరించే విధంగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని త్వరలో గుత్తి మండల కమిటీలు కూడా ఏర్పాటు చేస్తామని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్ట్26 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ 54వ పుట్టిన రోజు పురస్కరించుకొని టీమ్ పవన్ ఆర్మీ నందిగామ జనసేన పార్టీ అధ్వర్యంలో 31 ఆగస్టు (ఆదివారం) నాడు, నందిగామ పట్టణం క్లాత్ మర్చంట్ హాల్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు పురస్కరించుకొని నందిగామ పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి నలుగురికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీమ్ పవన్ ఆర్మీ సభ్యులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్







**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 26,(రిపబ్లిక్ న్యూస్):** మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం సమీపంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నిర్వహించిన పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నివారించాలని కోరారు. ఎందుకంటే అవి నీటి వనరులను కలుషితం చేస్తాయని, పర్యావరణ పరిరక్షణలో వ్యక్తుల పాత్రను కూడా వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడంలో ఏపిపిసిబి చొరవను అభినందించారు. ఏపిపిసిబి పర్యావరణ ఇంజనీర్ బివై.ముని ప్రసాద్ మాట్లాడుతూ రామ్ నగర్ లోని ఏపిపిసిబి ప్రాంతీయ కార్యాలయం సమీపంలో స్టాల్ ఏర్పాటు చేసిందని మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏపిపిసిబి సుమారు 3,000 మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఏపిపిసిబి అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల మీద కనికరం లేని ప్రభుత్వం

## మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం కార్పొరేషన్, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల మీద కూడా కనికరం లేదని నిర్దాక్షిణ్యంగా వాళ్ల పింఛన్లు తొలగిస్తున్నారని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు. మంగళవారం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు అధికారం రాకముందు పింఛన్లు పెంచుతామని హామీలు గుప్పించి ఉన్న పింఛన్లను తొలగించడం క్షమించరానిదన్నారు. ఓ చేత్తో పింఛన్లు సొమ్ము పెంచినట్లే పెంచి మరో చేతితో కోతలు పెట్టి కడుపు కొట్టడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల మందికి పింఛన్లు తొలగించి సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పింఛను సొమ్ము రాదని మీ పింఛను రద్దు అయిందంటూ నోటీసులు ఇస్తున్నారంటే ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. జిల్లాలో 9601 మంది దివ్యాంగుల పింఛన్లను తొలగించారన్నారు. ఒక్క అనంతపురం నగరంలోనే 1008 మంది దివ్యాంగులకు పింఛన్లు తొలగించినట్లు నోటీసులు ఇచ్చారన్నారు. అనంతపురం జిల్లా తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు తొలగించడంతో ధర్నాలు చేస్తుంటే కళ్ళు ఉండి కబోదిలా ప్రభుత్వము వ్యవహరిస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రతి 6 నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేసేవారన్నారు. గత ఐదేళ్లలో ఒక్క పింఛను కూడా తొలగించ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పింఛన్ల కోతల ప్రభుత్వముగా మారిందన్నారు. అర్హత ఉన్న చాలామందికి పింఛన్లు తొలగిస్తున్నారంటే ప్రభుత్వం వైద్యుల మీద కూడా ఒత్తిడి తీసుకొని వచ్చి పింఛన్లు తగ్గించాలని చెప్పడం వల్లే ఇదంతా జరుగుతోందన్నారు. సదరం ద్వారా వైద్యులు నిర్ధారించిన మేరకు ఇప్పటికే వికలత్వ సర్టిఫికెట్ ఇచ్చారని మళ్లీ వారికి వికలత్వం లేదంటూ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరుసుకొని దివ్యంగులందరికీ పింఛన్లు ఇవ్వాలని లేనిపక్షంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థిని ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు






**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి రాష్ట్రస్థాయిలో రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన డి.గౌసియా రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించింది. తాడిపత్రిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గౌసియా ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతోంది.జిల్లా స్థాయిలో ఈ నెల 23న నిర్వహించిన క్విజ్ పోటీలో గౌసియా 2వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలో బహుమతి సాధించిన గౌసియాను, కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి మరియు ప్రాంతీయ పర్యవేక్షక అధికారి వెంకట రమణ నాయక్ తదితరులు అభినందించారు. సెప్టెంబర్ లో జరిగే జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో ఈ బాలిక రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు.

# డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల ధృవీకరణ కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 26,(రిపబ్లిక్ న్యూస్):** రేపు నిర్వహించే డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల ధృవీకరణ కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, యూరియా అందుబాటు, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, స్వర్ణాంధ్ర 2047, పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిఎల్డిఓలు, డిఎల్పీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు అనంతపురం నగరంలోని ఆలమూరు రోడ్ లో ఉన్న బాలాజీ పీజీ కాలేజ్ (ఎంబిఏ) కళాశాలలో నిర్వహించే డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల ధృవీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం సీటింగ్ ఏర్పాట్లు, పోలీసు వారు సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలని, ఏపీఎస్పీడీసీఎల్



అధికారులు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల ధృవీకరణ కార్యక్రమానికి హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు నోడల్ అధికారిగా ఉంటారని, విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.

### యూరియా కొరత రాకూడదు

జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి, మార్క్ఫెడ్ డీఎంని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యూరియా కృత్రిమ కొరత నివారించేందుకు అగ్రికల్చర్, కోపరేటివ్, మార్క్ ఫెడ్, పోలీస్, రెవెన్యూ అధికారులతో జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీ ప్రభావవంతంగా పనిచేయాలన్నారు. ప్రైవేట్ వారు ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు యూరియా అమ్మితే నోటీసులు ఇవ్వాలని, ఎవరు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏ మండలంలో యూరియా సమస్య ఉంటే ఆ మండలానికి యూరియా అందించేలా చూడాలన్నారు. ఎక్కడా యూరియా కొరత లేదు అనేది అందరికీ స్పష్టంగా తెలియజేయాలన్నారు.

# రాష్ట్ర, జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు

## విఘ్నాలు తొలగాలి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో భాగమవుదాం

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 26,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర, జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ నేడు వినాయకుడిని ఘనంగా పూజించడం, ఊరేగించడం, నిమజ్జనం చేయడం చేస్తుంటారన్నారు. గణేష్ నవరాత్రులు అంటే 9 రోజులు వినాయకుడిని పూజించి 10వ రోజు నిమజ్జనం చేస్తారన్నారు.వినాయకుడిని భక్తితో పూజిస్తే తలపెట్టిన ఏ కార్యంలో అయినా ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా విజయం సాధిస్తారని నమ్మకం అని, అందుకే వినాయక చవితి పండుగ రోజు విఘ్నహర్త అయిన వినాయకుడి పూజ ఘనంగా చేస్తారన్నారు. ప్రతి ఏడాది భాద్రపద మాసంలో వినాయక చవితి పండుగను నిర్వహించుకుంటున్నామన్నారు.గణనాథుని ఆరాధన సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం, సద్భావనలను పెంపొందిస్తుందని, గణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యంతో నిండాలని కోరుకున్నారు.ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో భాగమవుదామన్నారు. రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గిద్దామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని ఈ సందర్భంగా అభిలషించారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ.. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.

# జిల్లా అధ్యక్షుని రేసులో అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్. మురళీధర్



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో బలిజ కులానికి చెందిన దాదాపు 4 లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్నారు.తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి నేటి వరకు మెజారిటీ బలిజలు తెలుగుదేశం పార్టీతో కొనసాగుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో బలిజలకు రాష్ట్రస్థాయిలో కానీ జిల్లా స్థాయిలో కానీ ఎటువంటి పదవులు, సరైన సామాజిక వర్గ సమీకరణలో చోటు లభించలేదు.అయితే గత పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ ఏ ఒక్కరికి ఎమ్మెల్యే ఎంపీ టికెట్లలో బలిజలకు అవకాశం కల్పించలేదు.రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ , రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లాకు సంబంధించినటువంటి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బలిజలకు న్యాయం చేసే దిశగా జిల్లా అధ్యక్ష పదవి జె.ఎల్. మురళీధర్ కి ఇచ్చినట్లయితే తెలుగుదేశం పార్టీని బలోపేతంగా గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తూ, కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ పార్టీకి వన్నెతెచ్చేలా పని చేస్తారని జె.ఎల్. మురళీధర్ పై కార్యకర్తలకు ప్రగాఢ విశ్వాసం నమ్మకం. అనంతరం 2022 సంవత్సరం వైయస్సార్ పార్టీ బలోపేతంగా ఉన్న సమయంలో రాష్ట్రంలోనే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఏకైక చైర్మన్ గా జె.ఎల్.మురళీధర్ గెలుపొందారు. ఆయన విద్యాభ్యాసం నుంచే నాయకత్వ లక్షణాలను ప్రస్ఫుటం చేస్తూ పదవ తరగతి నందు స్కూల్ పీపుల్ లీడర్ గా ఉన్నారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ నందు కాలేజ్ సెక్రటరీగా, సీనియర్ ఇంటర్మీడియట్ నందు కాలేజ్ చైర్మన్ గా ఆ తర్వాత డిగ్రీ లో ఆర్ట్స్ కాలేజీ జాయింట్ సెక్రటరీగా గెలవడం జరిగింది. 2005 సంవత్సరంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 3వ డివిజన్ కార్పొరేటర్ గా కూడా గెలుపొందారు. 2007వ సంవత్సరంలో జరిగిన జిల్లా ప్రణాళిక సంఘం సభ్యునిగా పోటీ చేసి జిల్లాలోని 7 మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ కి జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. అనంతరం జిల్లా ప్రణాళిక సంఘ సభ్యులుగా జిల్లా అభివృద్ధి కొరకు పని చేయడం జరిగింది. 2015 వ సంవత్సరంలో అప్పటి టౌన్ బ్యాంక్ కు అధ్యక్షుడిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఆయన విద్యార్థి దశ నుంచి నేటి వరకు జరిగిన ప్రతి ప్రత్యక్ష ఎన్నికల్లో కూడా విజయం సాధించిన వ్యక్తి కూడా జే.ఎల్.మురళీధర్ అనే విషయాన్ని గుర్తు చేసుకోవచ్చు. అనంతపురం అర్బన్ బ్యాంక్ 5 కోట్ల నుంచి 927 కోట్ల టర్నోవర్ కి తీసుకెళ్లి పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలు దళితులకు చెందినటువంటి చిరు వ్యాపార సంస్థలకు, తోపుడుబండ్లకు, టీ కొట్లకు ఇలా వివిధ రకాల వ్యాపారాలకుగాను రుణాలు ఇచ్చి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడ్డాడు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలవడానికి అనంతపురం అర్బన్ లో ప్రముఖ పాత్ర వహించినటువంటి వ్యక్తి జే.ఎల్. మురళీధర్ అనే విషయం నగ్న సత్యం. ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేస్తూ సుమారు 12 కేసుల్ని ఎదుర్కొని నేటి వరకు కోర్టుల చుట్టూ తిరుగుతూ పార్టీకి ఒక నిబద్ధత కలిగినటువంటి సైనికుడిగా తన అలుపెరగని పోరాటాన్ని చేస్తున్నటువంటి వ్యక్తి జె.ఎల్.మురళీధర్.

నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేస్తూ ప్రజలలో మమేకమై బలిజ, బడుగు బలహీన వర్గాలు దళితులు ముస్లిం, మైనారిటీలతో నిత్యం సంబంధాలు కలిగినటువంటి జే.ఎల్.మురళీధర్ కి తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్ష స్థానం వరించినట్లయితే పార్టీకి పూర్వ వైభవం తెస్తూ జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో పార్టీని పటిష్టపరుస్తారని నమ్మకం తెలుగుదేశం పార్టీ నాయకులలో కార్యకర్తలలో బలంగా ఉంది. తెలుగుదేశం పార్టీ ఎక్కడ ఎన్నికలు జరిగిన ఆ ఎన్నికల్లో జేఎల్ మురళిధర్ ముందు నిలుచుంటారు. అలాంటి వ్యక్తి నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో నుంచి పెనుగొండలో జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో తిరుపతిలో జరిగినటువంటి ఉప ఎన్నికల్లో తన బలమైన పాత్రను పోషించాడు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సుమారు 3 సంవత్సరాలు పొద్దుటూరు అబ్జర్వర్ గా పని చేశారు. ప్రస్తుతం మైదుకూరు అబ్జర్వర్ గా పని చేస్తున్నారు.నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి. ప్రజల సమస్యల కోసం పాటుపడే నీతి నిజాయితీ నిబద్ధతతో వ్యవహరించే మృదుస్వభావి జె.ఎల్.మురళీధర్ కి జిల్లా అధ్యక్ష పదవి వరిస్తుందని జిల్లాలో ఉన్నటువంటి మెజారిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# యాక్సిడెంట్ లో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి రూ.38,00,000 ప్రమాద బీమా చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

## ప్రమాద బీమా సౌకర్యం పొందాలంటే సిబ్బంది అందరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల క్రైం, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఆళ్లగడ్డ యూనిట్ నందు హోంగార్డుగా పనిచేయుచున్న ఎస్. మాలిక్ భాషా 208 విధులు ముగించుకొని వెళ్తున్న క్రమంలో ఆళ్లగడ్డ నుండి దొర్నిపాడు మధ్యలో యాక్సిడెంట్ కు గురికావడంతో 16-05-2025 న చనిపోవడం జరిగింది. సదరు హోంగార్డుకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండడంతో హోంగార్డు కుటుంబానికి పోలీస్ సాలరీ ప్యాకేజ్ కింద యాక్సిస్ బ్యాంక్ వారు 30,00,000/- లక్షల ప్రమాద బీమా కల్పించడంతోపాటు హోంగార్డు కూతురు మైనర్ కావడంతో 8,00,000/- లక్షలు అదనంగా బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. యాక్సిడెంట్ కు గురికాబడిన హోంగార్డు కుటుంబానికి ( భార్య హుస్సేన్ బి మరియు వారి పిల్లలకు) మొత్తం 38,00,000/-రూపాయలను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, హోంగార్డ్ డిఎస్పి ప్రసాద్, యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిట్టి చిట్టి మట్టి గణపతులను తయారు చేసిన విద్యార్థులు

**మహానంది, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్):** తిమ్మాపురం జడ్పీ పాఠశాల విద్యార్థులు మంగళవారం మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేశారు. ఎన్జీసీ జిల్లా కోఆర్డినేటర్, హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే నీటిలో ఉండే జీవులు చచ్చిపోయేంత నీరు కలుషితం అవుతుందన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడటం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకునే వారమవుతామని చెప్పారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ వినతి పత్రం అందజేత



**రాయికల్ పట్టణం ఆగస్ట్ 26. (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం జరిగిన జనహిత పాదయాత్ర లో సందర్భంగా రాష్ట్ర మీనాక్షి నటరాజన్ గారికి టి ఆర్ ఎస్ లో ఎమ్మెల్యే గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరడాన్ని వ్యతిరేకిస్తూ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో లేకపాయిన పార్టీని పట్టుకొని ఉండి ఎలాంటి బలోపేతానికి ఆకర్షణీయం కాకుండా కేసులు కి భయపడకుండా ఉండి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక యువజన కాంగ్రెస్ పదవులు బీఫామ్ లు అవకాశాలు మాకు ఇవ్వాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ ,సందీప్,భూమరెడ్డి,గుమ్మడి సంతోష్,బొద్దుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలి

### నిరసన వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు



**రాయికల్ పట్టణం. ఆగస్టు 26.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో తమకు చెల్లించవలసిన ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాయికల్ మండలం కు సంబంధించిన రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు, రాయికల్ మండలంలో రేషన్ డీలర్ అందరూ కలిసి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం వినతి పత్రాలను అందించారు, ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రేషన్ డీలర్లు ప్రతినెల పారదర్శకంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కానీ గత ఐదు నెలలుగా ప్రభుత్వం మాకు రావాల్సిన కమిషన్ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం మూడు నెలల బియ్యం పంపిణీ ఉదయం నుంచి సాయంత్రం వరకు పంపిణీ చేశామని అన్నారు గత ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో మేము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు రావలసిన కమిషన్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాయికల్ మండలంకు చెందిన రేషన్ డీలర్లు. కే శ్రీనివాస్. ఎస్ మురళి. సిహెచ్ రాజలింగం. బి రతిలాల్. జి హరికృష్ణ. సిహెచ్ రాజు.జి నర్సయ్య. ఏ లావణ్య. జి బాపిరెడ్డి. కే రత్నాకర్ రావు. పి శ్రీనివాస్. కే సంజీవ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 03 లక్షల ఎల్ఓసిని అందజేసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 26 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని 13 వ వార్డుకు చెందిన గోడికే హర్ష అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి, ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో సంప్రదించి 03 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. అందుకు సంబంధించిన ఎల్ఓసిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మంగళవారం బాధితుడి తండ్రి గోడికే రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, 13 వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad
Ph.No. 040-234504
Fax No. 040-234599

CHIEF MINISTER'S OFFICE

Lr. No.9037/CMRF-LOC/2025, Dated:25-08-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:23-08-2025
2. LOC Lr.No. 7648/CMRF-LOC/2025, Dated: 19-07-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of GODIKE HARSHA VARDHAN, S/O RAJU, H.NO.1-1-216, HAJI PURA, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**3,00,000/-** (**Rupees Three Lakh Only**) to undergo medical. in addition to the previous LOC. Dated 19-07-2025.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
GODIKE HARSHA VARDHAN,
S/O RAJU,
H.NO.1-1-216, HAJI PURA, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

## బూత్ స్థాయి నాయకులకు ఎంపీ అరవింద్ సహాయ నిధి అందజేత

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణంలో ఇటీవల మృతి చెందిన 173 బూత్ ఉపాధ్యక్షులు సిరికొండ బాలరాజు కుటుంబానికి ఇందురు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి బూత్ కార్యకర్తల సహాయనిధి (ఏడిఎఫ్) నుండి ఒక లక్ష రూపాయలు, రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన 146 బూత్ ఉపాధ్యక్షులు పసునూరి మహేష్ కు 35,000 వేల రూపాయలను నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్థాయి బూత్ సభ్యుల సమ్మేళనంలో బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ చేతుల మీదుగా అందజేశారు. ఆర్థిక సహాయం అందుకున్న వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదకాలంలో ఆదుకున్న ఎంపీ అరవింద్ ధర్మపురికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, వారు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా, ప్రజాసేవలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్, నాయకులు సుధవేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్, చిరుమల్ల ధనంజయ్, కోశాధికారి నెమూరి విజయ్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించండి

**తాండూరు ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**
సీజనల్ వ్యాధుల పై జాగ్రత్తలు పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ కౌన్సిలర్ వసంత మరియు డాక్టర్ రాధా పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 16వ వార్డును పూదూరు కాలనీలో వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ,మెడికల్ ఆఫీసర్ గిరిధర్ పిలుపుతో పూదూరు కాలనీలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పై పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వసంత మరియు డాక్టర్ రాధా మాట్లాడుతూ...
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అందరూ దోమల నియంత్రణ పై శ్రద్ధ చూపాలని అన్నారు. ఇండ్లలోని గోళాలు, నీటి తొట్లో, వాటర్ బాటిల్లలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని మన ఆరోగ్యం పట్ల మనం జాగ్రత్త పాటిస్తే ఆరోగ్యకరంగా ఉంటామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయలక్ష్మి వైదేవి ఆశా వర్కర్లు అరుణ యాదమ్మ తదితరులు ఉన్నారు.





## పర్యావరణ హితం కోసం విత్తన మట్టి వినాయకుని పూజిద్దాం..

### మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ

### విత్తన మట్టి వినాయకుల పంపిణీ





**తాండూరు, ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)** విత్తన మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించి పర్యావరణ హితం కోసం చేయూత అందించాలని, తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మిఅన్నారు. వినాయక చవితి పండుగ ను పురస్కరించుకుని మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు విత్తన మట్టి వినాయకుల పంపిణీ చేసారు.ఈ మేరకు తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, ప్రముఖ డాక్టర్లకు, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలుతో పాటు నాయకులకు ఇంటింటికి వెళ్లి విత్తన మట్టి వినాయకులను అందజేశారు.ఈ సందర్భంగా కోట్రిక విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం విత్తన మట్టి వినాయకులను పూజించాలని , పూజించిన మట్టి వినాయకులను విత్తనంతో నిమజ్జనం చేయాలని అన్నారు. వచ్చిన మొక్క ను సంరక్షించి వృక్ష సంపదను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ నాయకురాలు శకుంతల, పోటీ మహారాజ్ దేవాలయ మాజీ చైర్మన్ తర్లపల్లి భాను తదితరులు ఉన్నారు.

## మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ

### - జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేష్

### - చేతన సంస్థ ఆధ్వర్యంలో 250 మట్టి గణపతుల పంపిణి




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26( రిపబ్లిక్ న్యూస్)**
మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణానికి పరిరక్షణయని, చేతన స్వచ్ఛంద సంస్థ వారు ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయడం శుభపరిణామమని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ అన్నారు. మంగళవారం చేతన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణి కార్యకమానికి నరేష్ ముఖ్య అతిధిగా హాజరై 250 మట్టి గణపతులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైనవి మట్టి గణపతులని, దేశంలో అత్యధిక వైభవంగా జరిగే పండుగలలో వినాయక చవితి ఒకటన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతిష్ఠించే వినాయక విగ్రహాలు ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ తో తయారు చేసినవి కావడంతో నిమజ్జనం చేసినా నీళ్లలో కరిగిపోక పర్యావరణానికి ముప్పుగా మారుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు మట్టి గణపతులను ప్రతిష్టించేందుకు పునుకోవాలని,అప్పుడే పర్యావరణ పరిరక్షణ చేసిన వారమవుతామని పేర్కొన్నారు. అనంతరం చేతన సంస్థ అధ్యక్షులు కోట శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించడం కోసమే దాత జడల సుగుణ - రఘునాథం ల సహకారంతో మట్టి గణపతుల పంపిణి కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు రాజ్ కుమార్ తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ కమిటీకి సన్మానం





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 26 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పద్మశాలి వయోవృద్ధుల సంఘ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్, డైరెక్టర్లు అందె రాజేంద్రప్రసాద్, ఆడెపు నరేష్, కటుకం రవికుమార్, అందె సురేష్, రుద్ర సురేష్ లను ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి వయోవృద్ధుల సంఘ అధ్యక్షులు ఎక్కలదేవి గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాజెంగి లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు సిరిపురం గంగాధర్, అందె వెంకటరాజం, కోశాధికారి అల్లె లక్ష్మీనారాయణ, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ మాజీ ఉపాధ్యక్షులు రాడం అశోక్, మాజీ సహాయ కార్యదర్శి కటుకం నారాయణ, గజం ఆనంద్, గూడూరి చంద్రకాంత్, పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కార్యవర్గ సభ్యులు పడాల గణేష్, యువత ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు కస్తూరి కళాధర్, గాజెంగి మనీష్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, డాక్టర్ జ్ఞానేశ్వర్ మానస ఐకేర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**మల్లాపూర్ అగష్టు 27 ( రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు గారి అధ్వర్యంలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు రాక , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక నష్టపోయామని, ఇన్నేళ్లకు మా ఎదురుచూపులు పలించాయని కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంచనాలు తయారు చేయండి



**రాయికల్ రురల్ ఆగస్ట్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని గ్రామాల అభివృద్ధి పనుల కోసం అంచనాలు తయారు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. రాయికల్ మండలంలోని జగన్నాథూర్, నాయకపు గూడెం గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు తయారు చేయడానికి మంగళవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. తండాలలో అవసరమైన అభివృద్ధి పనుల గురించి అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన అభివృద్ధి శాఖ అధికారి, డిపిఓ మదన్, అధికారులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల స్థాయి పాఠశాల క్రీడల తేదీలు ఖరారు



**రాయికల్ రూరల్ ఆగస్ట్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల పాఠశాలల క్రీడల తేదీలను ఎంఈఓ రాఘవులు ఖరారు చేశారు. సెప్టెంబర్ 8న అండర్-14, అండర్-17 బాల, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 9న అండర్-14, 17 బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు, 10న అండర్-14, 17 బాల, బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు మండల కన్వీనర్, పిడి కృష్ణ ప్రసాద్ (9440037393) లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు భద్రత కల్పించాలి



**రాయికల్ పట్టణం. ఆగస్టు 26.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణం మరియు మాండల్ కేంద్రంలో జరిగే గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పెంచాలని మంగళవారం బీజేపీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నిమజ్జనం రోజుల్లో రాత్రివేళలో నిర్వాహకులకు ఇబ్బందులు లేకుండా ఫోకస్ లైట్లను ఏర్పాటు చేయాలని విన్నవించారు. అలాగే రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, భూమేశ్, సంజీవ్, ఆశన్న, శ్రీనివాస్, సతీష్ ఉన్నారు.

## పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



**మల్లాపూర్ అగష్టు 27 ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ప్రైమరీ స్కూల్లో టాయిలెట్స్ కి భూమి పూజ, ఇందిరమ్మ ఇండ్లు సందర్శన, %జా% సబ్ ప్లాన్ కింద మంజూరైన డ్రైనేజీకి భూమి పూజ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గారు, %బీజ% చైర్మన్ అంతడుపుల పుష్పలత గారు, కిషన్ సేల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి గారు, పుండ్ర శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజన్న, గారు వేంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే కల్వకుంట్ల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు







**మెట్టుపల్లి, ఆగస్టు 26- రిపబ్లిక్ న్యూస్.**
ఈ రోజు మెట్ పల్లి పట్టణంలో%శ్రీ% కీ.శే ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మరియు మెట్ పల్లి ఖాదీ గ్రామఉద్యోగ్ ప్రతిష్టన్ సంస్థ చైర్మన్ కల్వకుంట్ల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా వారికి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగినప్పుడు మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు మెట్ పల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మినీ వాటర్ ట్యాంకులు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగులు వారు పతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం చేసినారు వారు ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేరు అని అన్నారు అనంతరం సివిల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మనల లింగా రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,ఎండి జాఫర్,తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్,రెండ్ల వెంకటేష్,ఎట్టేం మల్లేశ్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్ మజ్జు,సమీర్ సర్కార్,జగదీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పనితీరును పరిశీలించిన ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్రం.సత్యవతి కోటేష్.





**పొన్న 26 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనితీరును ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమరం. సత్యవతి కోటేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడి, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్క పేద కుటుంబానికి తప్పకుండా వస్తాయని, ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు అధైర్య పడవద్దు అని, వివిధ పార్టీ వాళ్లు చెప్పే మాయమాటలు నమ్మవద్దని తెచ్చేది కాంగ్రెస్సే ఇచ్చేది కాంగ్రెస్సే గత ఎన్నికల సమయంలో మాట ఇచ్చాము ఇప్పుడు మాట నిలబెట్టుకుంటున్నాము. రానున్న రోజులలో అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎవరు కూడా ధైర్యపడవద్దని, కాంగ్రెస్ అంటేనే పేదవాడికి కడుపు నిండా తిండి ఉండడానికి ఇల్లు ఇచ్చే ఒకే ఒక్క ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. మళ్లీ వచ్చే లిస్టులో ఇంకా చాలామందికి ఇల్లు వస్తాయని ఇతరులు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఆయన అన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బగునూరే. మాధవ్ పటేల్, పొన్న మాజీ సర్పంచ్ కానిందే. చంద్రకళ,చౌహాన్ కిషన్ పటేల్, రెడ్డి, ఆనంద్ రావు, సంతోష్,ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండలంలో క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

**రైతులతో ముఖాముఖిగా మాట్లాడిన కలెక్టర్. - త్వరగా పంట నష్టం సర్వే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.**





**సిరికొండ 26 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండల కేంద్రం లో మొన్న కురిసిన వర్షాలకు వరదలకు (చిక్ మాన్) వాగు పరిసరాల ప్రాంతాలలో పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పంటలను చూసి పంట నష్టం ఎన్ని ఎకరాలు జరిగినది, ఏ ఏ పంటలు నష్టపోయాని రైతులను అశోక్,స్వామి, ఇబ్రాల్ లను అడిగి తెలుసుకున్నారు. భూములను గుర్తించి సర్వే త్వరగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మరియు సిరికొండ లో పాక్స్ సబ్ సెంటర్ గోడౌన్ ను పరిశీలించి అక్కడ యూరియా కొరత ఉందని తెలిసి త్వరలో యూరియా అందుబాటులోకి తేవాలని ఏ డి ఏ , ఏ ఓ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలో మండల తహసీల్దార్ తుకారం , ఎంపీడీఓ రవీందర్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు రైతులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు షేక్.ఇమామ్, మాజీ జడ్పీటీసీ కుంరం.చంద్రకళ రఘురామ్, కంచం. లక్ష్మన్, మాజీ సర్పంచ్ అనిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చోవాన్.ప్రకాష్, దుర్వ.ఆనంద్ రావు, బొడ్డు.దత్తు, రషీద్,యాదవ్ రావు,తోకల రాజు, భారీక్ రావు మరియు సిరికొండ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి వినాయకుల పంపిణీ..







**తాండూరు ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తాండూరు పట్టణంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సుమారు 500 నుండి 1000 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి విత్తన మట్టి గణపతులను తాండూరు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) దూరంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులని ప్రతిష్టించి పూజలు చేయాలని అన్నారు. తద్వారా పర్యావరణానికి కూడా తోడ్పాటు అవుతామని అన్నారు. కెమికల్ తో కూడిన సుద్ద మరియు కలర్స్ తో పర్యావరణం నాశనం అవుతాయని అన్నారు. ముఖ్యంగా నిమర్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యం ఏర్పడి పర్యావరణంలో మార్పులు సంభవిస్తాయని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించి నిమజ్జనం చేస్తే పర్యావరణాన్ని పరిరక్షణ అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అలంపల్లి శ్రీనివాస్, సభ్యులు చెన్నారం అనిల్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తర్లపల్లి భాను కుమార్, కార్యదర్శి చీకటి మర్ల పునీత్, వాసవి మహిళ సంఘం అధ్యక్షురాలు కోట్రిక నాగలక్ష్మీ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, సంఘాల సభ్యులు కోట్రిక నాగరాజు, కోట్రిక శ్రీకాంత్, కల్వ వంశి, జగదీష్, ఆయా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో గణేష్ చతుర్థి వేడుకలు

**ఆకట్టుకున్న వినాయకుల విగ్రహాల తయారీ విద్యార్థుల ప్రతిభ. -వినాయక చవితి విశిష్టత తెలియజేసిన విద్యార్థులు**








**తాండూరు ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థులకు చిన్ననాటి నుంచి వాతావరణ కాలుష్య నియంత్రణ పై అవగాహన కలిగి ఉండాలని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని విద్యార్థులచే పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. ఇందులో భాగంగా విద్యార్థులు ఆర్ట్ ,క్రాఫ్ట్ తో మొదలుకొని మట్టితో వినాయకుని ఎలా తయారు చేయాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి ప్రయాత్మకంగా విద్యార్థుల చే తయారు చేయించారు. ఇలా చిన్న తరగతి విద్యార్థులు తో పాటు హై క్లాస్ విద్యార్థులు కూడా వినాయక విగ్రహాల తయారీ చేసి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచేనీరు నేల వాతావరణం కలుషితం లేకుండా పర్యావరణ పరిరక్షణకు మనం ఎలా కట్టుబడి ఉండాలో విద్యార్థులకు వివరించడం కోసం పాఠశాలలో ఏకో వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. ఇందులో ప్రధానంగా వినాయకుని ప్రతిష్టించి పూజలు చేసే విద్యార్థుల కుటుంబాలకు ప్రత్యేకంగా ఎలా మట్టితో, చిత్రలేఖనంతో వినాయకుని తయారు చేస్తారో వివరించడం జరిగిందని తెలిపారు. మొదటిగా పూజించే ఆ వినాయకుని ఈ వినాయక చవితి పండుగ ద్వారా వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షానికి ఏ విధంగా మనం దోహద పాడతామో వివరించడం కోసమే ఈ కార్యక్రమాన్ని అన్నారు. అంతకుముందు విద్యార్థులు వినాయక చవితి సూక్తులు వినాయక చవితి పండుగ విశిష్టతను వివరించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సతీష్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

# హాతి రామ్,బాలాజీ మఠం కూల్చివేత కుట్ర

**రాష్ట్ర గిరిజన హక్కుల సాధన సమితి అధ్యక్షుడు భాస్కర్ నాయక్**



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 26**
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పరమభక్తుడైన హతీరామ్ బావాజీ మఠం కూల్చివేతకు కుట్ర జరుగుతోందని రాష్ట్ర గిరిజన హక్కుల సాధన సమితి అధ్యక్షుడు భాస్కర్ నాయక్ ఆరోపించారు. అనేక దశాబ్దాల చరిత్ర కలిగిన హతీరామ్ బావాజీ ఆస్తుల పరిరక్షణకు గిరిజనులు పోరాడుతామని స్పష్టం చేశారు. తిరుపతి చుట్టు పక్కల ఉన్న వందలాది ఎకరాల మఠం భూములను పరిరక్షించుకుంటామని భాస్కర్ నాయక్ పేర్కొన్నారు...

# జనాభా దామాషా ప్రకారంగా యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి

**- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26( రిపబ్లిక్ న్యూస్)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జగిత్యాల జిల్లాలో జనాభా దామాషా ప్రకారం గా అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు ప్రాధాన్యత కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండల యాదవ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలుమారు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో 5 ఎకరాల నుండి 25 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి గొర్రెల కాపరుల సహకార సంఘాలకు కేటాయించాలని, గొర్రెల కాపరులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాదవ సంఘం పేరిట ఎలాంటి సభ్యత్వ రుసుములు చెల్లించనవసరం లేదని, ఎవరైనా సభ్యత్వ రుసుముల పేరిట సమావేశాలు ఏర్పాటు చేస్తే అప్రమత్తంగా ఉండాలని యాదవులకు సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో యాదవ సంఘ భవనం, యాదవ విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కోసం ప్రభుత్వానికి అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో విన్నవించామని, త్వరలోనే కేటాయింపులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం యాదవ్, ఎరవేణి లక్ష్మణ్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి బైరి మల్లేశం యాదవ్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు గడ్డి మల్లేశం యాదవ్, బొద్దుల పోచమల్లు యాదవ్, సబ్బినేని చిన్న కొమురయ్య యాదవ్, గడ్డి శేఖర్ యాదవ్, బొమ్మెనవేణి నవీన్ యాదవ్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ ల కదలికల పై ప్రత్యేక నిఘా పెట్టాలి

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26( రిపబ్లిక్ న్యూస్)**
గతంలో రౌడీ షీటర్లుగా నమోదైన వారి పట్ల ప్రత్యేకంగా నిఘా పెట్టాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్ లను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులలో సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రయల్ లో ఉన్న సిడి ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రేవ్, ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.ఎస్ ఓ పి ప్రకారమే ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 యస్ ఇంప్లిమెంటేషన్ ను పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5 యస్ ను ఆర్డర్ ప్రకారంగా ఇంప్లిమెంటేషన్ చేయాలని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని రూరల్ సి .ఐ సుధాకర్ ను ఆదేశించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. అనంతరం సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పీ రఘు చందర్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్సైలు సధాకర్, సుధీర్ రావు,గీత,రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగష్టు 26(రిపబ్లిక్ న్యూస్)**పెద్దపల్లి జిల్లా జూలపెల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ప్రభుత్వం తరపున 18 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాల ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందజేసారుఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని,అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని, సిమెంట్,స్టీల్ ధరలు తగ్గించేల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బేస్మెంట్,ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని,వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు,ఇంకా అర్హత ఉండి ఇళ్లు రాని వారు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో సహకార సంఘము చైర్మన్ సంజీవ్ ధర్మారం మండల పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్ అజయ్ పాల్ రెడ్డి కొమ్మ రాజేశం కృష్ణ రెడ్డి అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుడిని పూజించి సంబరాలు జరుపుకున్న ఎడిఫై ఇంగ్లీష్ మీడియం స్కూల్ బృందం




**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 26** పర్యావరణానికి మేలు చేసే మట్టి వినాయకుడిని వినాయక చవితి సందర్భంగా పూజించాలని శాంతిపురం గడ్డురు ఏడిఫై ఇంగ్లీష్ మీడియం స్కూల్ మేనేజ్మెంట్ సూచించారు. ఎడిఫై ఇంగ్లీష్ మీడియం స్కూల్ మట్టి వినాయకుడి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే అవగాహన కార్యక్రమాన్ని స్కూల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ తో తయారుచేసే వినాయకుడి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలియజేశారు. కుప్పం మహిళా అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నీళ్లలో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై చర్మవ్యాధులు , క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మట్టి వినాయకులను విద్యార్థుల చేత తయారు చేయించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ సి. శ్రీనివాసులు , డి ఈశ్వరఆచారి, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పర్వదినానికి ముస్తాబవుతున్న మోక్ష గణపతి ఆలయం

**చౌడేపల్లి ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 26**



చౌడేపల్లి మండలంలో శెట్టిపేట సర్కిల్ లో పుంగనూరు నియోజకవర్గంలోనే ప్రత్యేకంగా మోక్ష గణపతి ఆలయంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహం ఆరు గ్రామాలలో మంగళ వాయిద్యాలు చెక్కభజనలు కోలాటల మధ్య కోలాహలంగా ఊరేగింపుగా కార్యక్రమం జరుగుతుంది. జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా ప్రత్యేకంగా గణపతి తలపై మోక్షాన్ని అందించే పరమశివుడు, ఆయన తనయుడు వినాయక స్వామి కొలువై ఉన్నాడు . మోక్షాన్ని అందించే పరమశివుడు, వినాయకుడు ఇరువురి దేవుళ్ళ కలయికతో మోక్ష గణపతి ఆలయంగా భక్తుల కొంగు బంగారం గా విరాజిల్లుతున్న ఆలయంలో వినాయక చవితి రోజు ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకోని స్వామి వారి కృపాకటాక్షాలకు పార్థులు కావాలని కోరడం అయినదిశెట్టిపేట గ్రామస్తులు పురుషోత్తమ రాజు మాదిరాజు లక్ష్మీపతి రాజు

# నిమజ్జనానికి అంతా సిద్ధం.....

### తిరుపతి నగర కమిషనర్ మౌర్య





**తిరుపతి ఆగస్టు 26(రిపబ్లిక్ న్యూస్)** వినాయక సాగర్ లో నిమజ్జనానికి జరుగుతున్న అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. వినాయక సాగర్ లో జరుగుతున్న ఏర్పాట్లను పోలీస్, నగరపాలక సంస్థ, తుడా అధికారులతో కమిషనర్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి వినాయక సాగర్ లో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పిల్లలు పెద్దలు అందరూ వచ్చి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిమజ్జనం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే వారందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఆయా మార్గాల్లో రద్దీ లేకుండా, సాగర్ వద్ద సాఫీగా నిమజ్జనం చేసేందుకు వీలుంటుందని అన్నారు. విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామని, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచామని అన్నారు. తెప్పలను కూడా పరిశీలించాలని అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మానిటర్ల ద్వారా సిబ్బంది నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనానికి వచ్చే వారు సూచించిన మార్గాల్లో వచ్చి వెళ్లాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చవితి వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ రవీంద్ర, డీఎస్పీ భక్తవత్సలం, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈలు రమణ, లలిత, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, నిమజ్జన కమిటీ చైర్మన్ సామంచి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## కన్యాకుమారి చిత్రాన్ని ఆదరించండి



**తిరుపతి ఆగస్టు 26(రిపబ్లిక్ న్యూస్)** మధు శాలిని ప్రెజెంట్స్ లో నూతన దర్శకుడు సృజన్ అట్టడ దర్శకత్వంలో కన్యాకుమారి చిత్రం రూపొందించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న హీరోయిన్ పల్లెటూర్లో వ్యవసాయం చేసుకుంటున్న హీరో వీరిద్దరి మధ్య జరిగే ప్రేమ కథ, రొమాంటిక్ ఈ సినిమాకు ప్రాణం పోస్తుందన్నారు.

## టిటిడి మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డికి భక్తి లేదు, దేవుడంటే భయం లేదు..

### అసత్య ఆరోపణలతో టిటిడి పై బురద జల్లితే ఊరుకోం

### చేసిన పాపాలకు పక్షాత్తప్పడు.. లేదంటే శిక్ష తప్పదు

### తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరిక.

**ఆగస్టు 26(రిపబ్లిక్ న్యూస్)**



దేవుడంటే భయం లేదు భక్తి అసలే లేని కరుణాకర్ రెడ్డి కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా టిటిడి పై బురద జల్లడం మానుకోవాలని తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి సూచించారు.. టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, సహచర బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, పనభాకలక్ష్మి గార్లతో కలిసి తుడా చైర్మన్ టిటిడి బోర్డు సభ్యులు దివాకర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. దేవలోక్ నిర్మాణం చేపటిదలచిన అజయ్ కుమార్ అనే వ్యక్తి ని గత ప్రభుత్వ పెద్దలు గన్ తో బెదిరించి 20 ఎకరాల భూమిని వెనక్కు తీసుకోని ముంతాజ్ హోటల్ కు ఇచ్చారని గుర్తు చేశారు. నేడు ఆ వ్యక్తులే మా కూటమి ప్రభుత్వంపై, టిటిడి పై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. తమ టిటిడి బోర్డు ఏర్పడిన తర్వాత సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంతృప్తికర దర్శనం కల్పిస్తూ అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. టిటిడి మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి రూమ్ లో కెమెరా ముందు కూర్చుని టిటిడి పై బురద జల్లాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. చేసిన తప్పులకు పశ్చాత్తాపం పడుతూ గోవింద నామస్మరణ చేసుకోవాలని హితావు పలికారు.. అనేక తప్పుడు నిర్ణయాలతో టిటిడి ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసిన వ్యక్తి నేడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# అంతరాష్ట్ర దారి దోపిడీ దొంగల ముఠా అరెస్టు

### నంద్యాల, కర్నూలు, ప్రకాశం, సత్యసాయి అన్నమయ్య, గుంటూరు జిల్లాలలోని

### వివిద పోలీస్ స్టేషన్ల పరిధిలలో జరిగిన దోపిడీలు, దొంగతనాలు చేసిన కేసులలో ముద్దాయిల అరెస్టు

### సుమారు 10,85,000/-రూపాయల విలువగల సొత్తు స్వాధీనం -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా








**నంద్యాల క్రైం, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా పరిధిలోని పాణ్యం మండలం పిన్నపురం కొండలలోని దుర్గం వాగులో ఉన్న వాటర్ ఫాల్స్ సమీపంలో గుడారం వేసుకొని దొంగిలించిన బంగారు, వెండి వస్తువులు, నగదు, రెండు మోటార్ సైకిల్ లు, 4 మారణాయుధాలు పెట్టుకొని ముద్దాయిలకోసం పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ రెడ్డి వారి సిబ్బంది, నంద్యాల సీసీఎస్ సిబ్బంది బృంధాలుగా ఏర్పడి, పలు ప్రాంతాలు తిరిగి, వారి కదలికలపై నిఘా ఉంచి మంగళవారం చాకచక్యంగా పట్టుకోవడం జరిగినది. ముద్దాయిలు 2016వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లా కర్నూలు జిల్లా, ప్రకాశం జిల్లా, సత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లా, గుంటూరు జిల్లా లలోని వివిద పోలీస్ స్టేషన్ల పరిధిలలో దొంగతనాలు దోపిడులకు పాల్పడుతు పోలీసులకు సుమారు 8 సంవత్సరముల నుండి పోలీసు లకు దొరకాకుండా కొండలలో తప్పించుకొని తిరుగుతూ నేరాలు చేస్తున్నారు. ముద్దాయిలు జల్సాలకు అలవాటు పడి పాణ్యం, నంద్యాల చుట్టు పక్కల గ్రామములలో రాత్రి సమయములలో పరిధిలలో రోడ్డు పక్కన కాపలా కాస్తు దారి దోపిడీలు, తాళాలు వేసిన ఇండ్లపై నిఘా పెట్టి ఇంటి దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన సొమ్మును సమానముగా పంచుకొనేవారు. చెంచు దాసరి అంకన్న ఇతని పైన 34 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 17 కేసులలో అరెస్టు చేయడమైనది. బాపట్ల సత్య హరిచంద్రుడు ఇతనిపై సుమారు 16 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 14 కేసులలో అరెస్టు చేయడమైనది. బాపట్ల చిన్న ఉసేని ఇతనిపై 10 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 7 కేసులలో అరెస్టు చేయడమైనది. చెంచు దాసరి జమ్ములు ఇతనిపై 12 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 7 కేసులలో అరెస్టు చేయడమైనది. గుంటూరు జిల్లా యడ్లపాడు పోలీసు స్టేషన్ కేసు లలో మొత్తం 8 మంది పాల్గొనగా అందులో నలుగురికి జీవిత ఖైదు పడినది. ఈ కేసులోని దాసరి అంకన్న, చెంచు దాసరి జమ్ములు కూడా ఉన్నారు. విచారణ సమయంలో కోర్ట్ కు హాజరు కాలేదని పోలీసులు తెలిపారు.

### స్వాధీన పరుచుకున్న సొత్తు వివరాలు

నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 11 తులాలు బంగారు, సుమారు 21 తులాలు వెండి, రూ.10,100/- రూపాయలు నగదు, రెండు మోటర్ సైకిల్లను, 4 పిడిబాకులు, 2 కత్తులు లను స్వాధీనం చేసుకోవడమైనది. పై కేసులలో రికవరీ చేసిన చోరీ సొత్తు మొత్తం విలువ సుమారు 10 లక్షల 85 వేలు రూపాయలు ఉంటుంది. ఈ దొంగతనము కేసుల రికవరిలో ప్రతిభ కనబరచిన సిబ్బందిని నంద్యాల జిల్లా అధిరాజ్ సింగ్ రాణా, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి అల్ఫోన్స్ అభినందించడంతో పాటు నగదు రివార్డు అందజేయడం జరిగింది.

## మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

### : చౌడేపల్లి గ్రామీణ పట్టణ సాంఘిక సేవా సంఘం

**చౌడేపల్లి ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్)ఆగస్టు 26**



పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయకుల నే పూజిద్దామని చౌడేపల్లి గ్రామీణ పట్టణ సాంఘిక సేవ సంఘం సభ్యులు కోరారు ఈ మేరకు మండలంలోని చేరాల మండలం పరిషత్ స్కూల్ ఆవరణలో చౌడేపల్లి గ్రామీణ పట్టణ సాంఘిక సేవ సంఘం తరఫున 80 మట్టి వినాయక విగ్రహాలను ఉచితం గా పంపిణీ చేశారు ఈ సందర్భంగా సి జి పి ఎస్ సంస్థ ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి కోశాధికారి మల్లికార్జున మాట్లాడుతూ ముందుగా ఉపాధ్

## వినాయక చవితి మహోత్సవానికి ముస్తాబు అవుతున్న మోక్ష గణపతి ఆలయం





**పుంగనూరు ప్రతినిధి 26 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలంలో శెట్టిపేట గ్రామం నందు ఉన్నటువంటి శ్రీ మోక్ష గణపతి ఆలయంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహం 6 గ్రామాల్లో మంగళ వాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటాల మధ్య కోలాహలంగా ఊరేగింపుగా స్వామివారు వెళ్లడం జరుగుతుంది. జిల్లాలోని ఎక్కడా లేనివిధంగా ప్రత్యేకంగా గణపతి తలపై మోక్షాన్ని అందించే పరమశివుడు, ఆయన తనయుడు వినాయక స్వామి కొలువై ఉన్నాడు. మోక్షాన్ని అందించే పరమశివుడు వినాయకుడు ఎరువుల దేవుళ్ళు కలయికతో మోక్ష గణపతి ఆలయంగా భక్తులు కొంగుబంగారంగా విరాజల్లుతున్న ఆలయంలో వినాయక చవితి రోజు ప్రత్యేక పూజలతో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని పురుషోత్తమ రాజు, లక్ష్మణ రాజు , శెట్టిపేట గ్రామస్తులు కోరారు.

## బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి నియామకానికి దరఖాస్తు వేసిన చౌడేపల్లి జనసేన నాయకులు

**పుంగనూరు ప్రతినిధి 26 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**



చౌడేపల్లి మండల నాయకులు మనేరి హేమంత్ కుమార్ తల్లి మనేరి భాగ్యమ్మ శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ నియామకానికి దరఖాస్తు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోనే అతి పెద్ద రెండవ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి దేవస్థానం నందు కమిటీలో ఎన్నికై ఆ తల్లికి సేవ చేసుకునే భాగ్యం దక్కాలని కోరుకుంటూ ఆ తల్లి ఆశీస్సులు మాపై ఉండాలని కోరుకుంటూ దరఖాస్తు చేసాము. అంతేకాకుండా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులుతో, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు, పుంగనూరు జనసేన పార్టీ ఇన్చార్జి గంగాధర్ రాయల్ (చిన్న రాయల్), పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు కోలా సోమశేఖర్ సహకారంతో ఈ దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు.

## ఆళ్లగడ్డలో పర్యావరణ హిత ఏకో ఫ్రెండ్లీ ఏకో గణేశ్ విగ్రహాల పంపిణీ



నంద్యాల క్రైం, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఫోర్ రోడ్డు సర్కిల్ వద్ద ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ మంగళవారం 100 కుటుంబాలకు ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గణేశ్ ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకోవాలి. కాలుష్యాన్ని నివారించి సుస్థిరమైన ఉత్సవ సంస్కృతి ఏర్పరుచుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ సిఐ యుగంధర్, ఎస్ఐలు జయప్ప, నగీనా, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రజా ఆత్మగౌరవ ప్రజల కోసం



**నేడు వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని రిపబ్లిక్ ప్రత్యేక కథనం**



# మహా గణపతి.. నమో నమః

## వాడవాడలా కొలువుదీరేందుకు సిద్ధమైన గణనాథులు

## ఏర్పాట్లలో బిజీ బిజీ

**బండి ఆత్మకూరు,ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్)**

**- మహా గణపతి అంటే గణేశుడి యొక్క సర్వోన్నత రూపం, గణపతి శాఖలో ఆయనే అత్యున్నత దేవుడు అని సూచిస్తుంది. ఈ రూపం ఆనందం, సంపద మరియు వైభవాన్ని సూచిస్తుంది. గణపతి అనే పదం "గణాలకు అధిపతి" అని అర్థం. మహా గణపతి అనే పదం, గణేశుడిని గణపత్య శాఖలో అత్యున్నత దైవంగా సూచిస్తుంది. గణేశుడి యొక్క అనేక రూపాలలో మహా గణపతి అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది.ఆయన రూపం ఆనందం, సంపద మరియు శ్రేయస్సును ప్రసరింపజేస్తుంది. మహా గణపతి రూపం భారతదేశంలో విస్తృతంగా పూజించబడుతుంది. అలాగే వర్ణించబడుతుంది. గణేశుడిని ఈ క్రింది పేర్లతో కూడా పిలుస్తారు.గణపతి, వినాయకుడు, పిళ్ళైయార్, సిద్ధి వినాయకుడు. పార్వతి తనయ,లంబోధరుడు తదితర పేర్లతో పిలుచుకుంటారు.**







## వినాయక వ్రత కథ

పూర్వకాలంలో గజాసురునికి ఇచ్చిన వరం వల్ల శివుడు గజాసురని కుక్షిలో ( కడుపులో) ఉండిపోయాడు. శివుని జాడలేక ముల్లోకాలు తల్లడిల్లిపోయాయి. అప్పుడు బ్రహ్మ విష్ణువులు గంగిరెద్దుల వాడివేషంలో గజాసురుని వద్దకు వెళ్లి ఆటపాటలతో మెప్పించగా ఆ గజాసురుడు సంతోషించి ఏ వరం కావాలో కోరుకోమన్నాడు. నీవు నీ కుక్షీ యందు నిక్షిప్తం చేసుకున్న శివున్నీ కోరుకున్నారు. మాట మార్చకుండా గజాసురుడు సరే అన్నాడు. నంది తన కొమ్ములతో గజాసురుని పొట్ట చీల్చి శివున్ని పరిగ్రహించాడు. అంతట ఆ గజాసురుడు శివ! నీవు నా శిరస్సుకు గణ్యతను చేకూర్చి నీవు నా చర్మం ధరించాలని వరం కోరుకుంటాడు. సరే అన్నాడు ఆ సర్వేశ్వరుడు. బ్రహ్మ, విష్ణు, శివ ఇంద్రాదులు దేవలోకానికి బయలుదేరారు.

## వినాయకుని జననం

పరమేశ్వరుడు వస్తున్నాడన్న వార్త కైలాసంలో పార్వతికి తెలిసి అభ్యంగన స్నానం చేసి పతికి స్వాగతం చెప్పాలని అభ్యంగన స్నానానికి తయారైంది. తన ఒంటికి నలుగు పెట్టుకున్న నలుగు పిండితో ఒక బొమ్మను తయారు చేసి తన తపః శక్తి వల్ల పొందిన వరంతో ఆబొమ్మకు ప్రాణ ప్రతిష్ట చేసి మందిరం వద్ద కాపలాగా ఉంచింది. లోపలికి ఎవరిని రాని వద్దని చెప్పి ఆ తల్లి స్నానానికి వెళ్ళింది. గజాసురు నుంచి విముక్తి పొంది కైలాసానికి వచ్చిన శివుడు లోపలకు వెళ్ళబోగా గుమ్మం వద్ద బాలుడు అడ్డగించాడు. తాను ఈ కైలాసానికి అధిపతినని, పార్వతి భర్తనని శివుడు చెప్పాడు. నువ్వు ఎవరైనా సరే లోపలికి వెళ్లడానికి వీలులేదని ఆబాలుడు వారించాడు. వారి ఇరువురి మధ్య వాద ప్రతివాదాలు పెరిగాయి. ఈ క్రమంలో శివుడికి కోపం హెచ్చించి ప్రమాద కణాలు కూడా ఆబాలుని ముందు ఓడిపోయాయి. ఇక తాళలేక శివుడు త్రిశూలంతో బాలుడి శిరస్సును ఖండించాడు. పార్వతి వచ్చి నిర్జీవుడుగా ఉన్న బిడ్డని చూసి నాథా! పసివాన్ని ఇంత దారుణంగా హింసిస్తారా! అని రోధించింది. శివుడు తన తొందరపాటుకు చింతించాడు. నీ బిడ్డని బ్రతికిస్తానని పార్వతికి మాటిచ్చాడు. వెంటనే తన పరివారాన్ని పంపించి ఉత్తరం ముఖంగా పరున్న వారి శిరస్సును తెమ్మన్నాడు. ఆపరివారం ముల్లోకాలు గాలించారు. ఎక్కడ ఏప్రాణి కూడా దొరకలేదు. వెతకగా వెతకగా గజాసురుడు ఉత్తర దిక్కుగా పడుకుని మరణస్థితిలో ఉన్నాడు. ఆగజాసురుని శిరస్సును తెచ్చి బాలుని మొండానికి అతికించి సజీవుడ్ని చేశారు. పార్వతి ఆనందించింది. వినాయకుని గజ ముఖం గలవాడని, గజనానుడనీ,వినాయకుడిని, లంబోదరుడని పరిణామాలతో పార్వతీ తనయున్నీ అల్లారు ముద్దుగా పెంచుతున్నది.





## వినాయకుడి ఆదిపత్యం

కొంతకాలమునకు పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి జన్మించాడు. అతడు మహాబలశాలి. ఒకనాడు మునులు దేవతలు పరమేశ్వరుని దేవా! విఘ్నములకు అధిపతి కావాలని కోరారు. అందుకు వినాయకుడు, కుమారస్వామి విఘ్నాతిపత్యమునకు పోటీపడ్డారు. అంతట శివుడు నయనలారా! ఈ ముల్లోకాల్లో గల పుణ్య నదులలో స్నానమాడి ముందుగా నావద్దకు ఎవరు వస్తారో.. వారికే విఘ్నాధిపత్యం ఇచ్చెదనని చెప్పాడు. ఇది విన్న కుమారస్వామి తన వాహనమైన నెమలిపై ఎక్కి బయలుదేరాడు. గజనానుడు తండ్రి .. నా అసమర్థతను చాటుటకు ఇలాంటి పరీక్షలు తగునా అని వేడుకొనగా పరమేశ్వరుడు దయాలుడై (సక్రు నారాయణేక్తపు మాస్కల్ప శతత్రయం గంగాది సర్వేతీర్ధేశు స్నాతో భవతి పుత్రక కుమారా! )అని నారాయణ మంత్రమును ఒకసారి జపించిన వారికి ముల్లోకాలలో గల సమస్త నదుల యందు స్నానమాచరించిన ఫలం కలుగునని చెప్పగా.. ఆగణపతి కైలాసమునే ఉండి నారాయణ మంత్రం జపిస్తూ తల్లిదండ్రులకు ముమ్మారు ప్రదక్షిణం చేశారు. కుమారస్వామి తాను వెళ్లే నదులకు ముందుగానే వెళ్లి స్నానాధుల ఆచరించి ఎదురు వస్తుండేవాడు. అప్పుడు ఆయన తన అజ్ఞానానికి చింతించిన వాడై కైలాసమునకు వచ్చి తండ్రి .. నా అజ్ఞానమును మన్నించి గణపతికే విఘ్నాతిపత్యం ముసంగవలెనని వేడుకొనెను. అంతట పరమశివుడు బాత్రపద శుద్ధ చతుర్థి నాడు గణపతికి విఘ్నాతిపత్య అప్పగించెను.



## విశిష్ట పూజలు

ఆ తర్వాత ఆనాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరుని తమ శక్తి కొలది కుడుములు, ఉండ్రాళ్ళు, టెంకాయలు, పళ్ళు మొదలగు బక్షోజములతో యధాశక్తి పూజించారు. విఘ్నేశ్వరుడు సంతుష్టుడై తాను భుజించగా మిగిలినవి తన వాహనమైన మూషికమునకు ఇచ్చి మిగిలినవి చేత పట్టుకుని గుప్తాశయముతో కైలాసమునకు వచ్చి మాతా, పితృలకు పాదాభివందనం చేయ సంకల్పించగా ఉదరము సహకరించక మానవ అవస్థలు పడుచుండగా శివుని శిరస్సు యందున్న చంద్రుడు చూచి పకపక నవ్వేను. గణపతికి కోపం వచ్చి తన దంతపు కోరను విరిచి చంద్రుని మీదకు విసిరాడు. ఆ దెబ్బకు ఏర్పడిన మచ్చ చంద్రునిలో ఈనాటికి ఉన్నది. ఆవేశంలో ఉన్న వినాయకుడి పొట్ట చిట్లింది. దేవతలు శివాభరణమైన నాగుపాముతో బొజ్జను కట్టారు. కుమారుడి పరిస్థితి చూసిన పార్వతీదేవి ఉగ్రరాలై చంద్రుడిని చూచి ఓరి! చంద్ర.. నీకంటికి నాకుమారుడు అంత చులకనగా కనపడ్డాడా! అని ఆగ్రహించింది. అందగాడు అనుకుంటున్నా నిన్ను చూసిన వారికి నీలాపనిందలు కలుగుతాయని శపించింది. ఆజగన్మాత శాపానికి చంద్రుడు గడగడలాడిపోయాడు. జగదీశ్వరి పాదాల మీద పడి శాపం ఉపసంహరించమనీ కోరాడు. శాపం ఉపసంహరించబడదన్నారు.. కాత్యాయని. దేవతలంతా కలవరపడి తల్లీ! చంద్రుడిని క్షమించు. చంద్రుడిని చూడకుండా ఉండడం ఎవరికీ సాధ్యం కాదు. ఎవరికి ముఖం చూపలేక.. ఎవరు తన ముఖం చూడక.. చంద్రుడు ఎక్కడైనా దాక్కుంటే దివి రాత్రులు ఎలా జరుగుతాయి? జనులు ఎలా జీవిస్తారు తల్లీ! చంద్రుడి కోసం కాకపోయినా లోకాలను సంరక్షించేందుకైన మీ శాపాన్ని ఉపసంహరించని దేవతలు ప్రార్థించారు. అప్పుడు పార్వతీదేవి దేవతలారా! మీ అభ్యర్థనను అర్థం చేసుకున్నాను. శాపం తప్పదు, శాప ప్రభావం పడకుండా కరోనోపాయం చెబుతాను. గుర్తు కలిగి మసలుకోండి. భాత్ర పెద్ద శుద్ధ చవితి నాడు వినాయకుడిని పూజించి పూజ క్షేత్రాలు శిరస్సున జల్లుకున్న వారికి ఎట్టి నీలాప నిందలు రావని వరమిచ్చింది. ఈ విషయాన్ని విస్మరించిన లక్ష్యం చేసిన ఎట్టి వారాలకైనా నీలాప నిందలు తప్పవు. ఈ విషయాన్ని గమనించకపోవడం వల్లనే శ్రీకృష్ణుడు, రుషిపత్నులు అపనిందలపాలయ్యారు అని సెలవిచ్చారు.

## నేడు వినాయక చవితి

భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈ సందర్భంగా యావత్ రాష్ట్రవ్యాప్తంగా గణనాథులు కొలువు తీరేందుకు సిద్ధమయ్యారు. భక్తాదులు ఇప్పటికే ఆయన రాక కోసం వేచి చూస్తూ ఏర్పాట్లు చేస్తున్నారు. గణనాథుడు కొలువు దీరిన తర్వాత ప్రతిరోజూ వేద శ్లోకాలు , ప్రార్థనలు, పూజలు జరుగుతాయి. చివరి రోజు భక్త జన సందోహం మధ్య మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపులు చేసి సమీపంలో ఉన్న నదులు, వాగుల్లో విగ్రహ నిమజ్జన కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టారు. ముందస్తుగానే గణేష్ ఉత్సవ కమిటీలతో సమీక్షలు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

# మానవ సేవ కన్నా మిన్న లేదని చాటిన మహిళామణి మదర్ థెరిస్సా

## సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
భారతరత్న మదర్ థెరిస్సా 115 వ జన్మదినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని సెయింట్ అన్స్ హాస్పిటల్ వద్ద వారి విగ్రహానికి జనసేన నాయకులతో కలిసి పాల్గొని ఘనంగా నివాళులర్పిం చిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ "మనం మాట్లాడే ప్రతి పలుకు ప్రేమతో ఉండాలి. మనం ఎక్కడికి వెళ్తే అక్కడ ప్రేమ పంచాలి." అని మదర్ థెరిస్సా మాటలను గుర్తు చేశారు. మానవ సేవ కన్నా మిన్న లేదని చాటిన మహిళామణి మదర్ థెరిస్సా అని అన్నారు. ఈ దేశంలో పుట్టకపోయినా, ఈ దేశంలోని ఆపన్నులు, ఆర్తులు, ఆపదలో ఉన్నవారిని ఆదుకొను టలో ఆమెను మించిన వారు లేరని. ప్రపంచంలోని గొప్ప మహిళామణులలో ఎవరు అంటే ఆమె పేరు పేర్కొనకుండా వేరొకరి పేరు చెప్పటానికి కుదరదని. అందుకే ఆమె ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన వనిత అనటం లో ఏమాత్రం అతిశయోక్తి ఉండదని తెలిపారు. మదర్ థెరిస్సా చేసిన సేవలకు పద్మశ్రీ, భారతరత్న లాంటి అత్యున్నత పురస్కారాలు అందించారని, అదే విధంగా చేసిన సేవలు శాంతి బోధనలకు ప్రపంచ అత్యున్నత పురస్కారం నోబెల్ శాంతి బహుమతి ఆమెకు ప్రకటించారని తెలిపారు. అలాగే ఈ మాతృమూర్తి మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య రత్నగా పిలువబడే మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల వెంకట లక్ష్మి నారాయణ(కొండా) ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, సర్పంచ్ లు లేళ్ళ హరికృష్ణరెడ్డి, వడ్డే పరమయ్య, మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల వెంకట లక్ష్మి నారాయణ (కొండా), ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తా పురుషోత్తం, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, జనసేన నాయకులు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు తునికిపాటి శివ, జనసేన నాయకులు గాదెల రామారావు, భూక్యా రాజా, చిలుకూరి శ్రీనివాసరావు, లక్ష్మిశెట్టి శివరావు, తన్నీరు నాగేంద్ర, మేడూరి వెంకటాద్రి (బబ్లూ), లింగాల అరవింద్, దూడ్ల వినయ్, పుప్పాల భారత్ సాయి, పొన్నంగంటి శ్రీనివాసరావు, కాసర్ల బాలస్వామి, దేవరగట్ల రాజేంద్ర, బండి నరేష్, మల్లెంపూడి శివ, గొల్లపూడి ముక్తేశ్వరరావు, వేముల రాజు, యెల్లోజీ జాదవ్, గొర్రెపాటి సుదర్శన్, షేక్ ఆసిఫ్, యేసుపోగు కృపారావు, పాటి జగ్గయ్య, కత్తుల వెంకటేష్, శివ లతో పాటు సెయింట్ అన్స్ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# బాల భక్త గణేష్ ఉత్సవ కమిటి నెహ్రూ నగర్




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ సైనికులు సాధించిన ఘన విజయానికి ప్రతీక ఐన ఆపరేష న్ సిధూర్ మహాదేవ్ లను స్పూర్తిగా తీసుకొని ఈ సంవత్సరం పట్టణంలోనే అతి పెద్దదైన గణపతి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్టు నెహ్రూనగర్ బాలభక్త గణేష్ ఉత్సవ కమిటీ తెలిపింది సూర్యుడు ఎలా అయితే మానవాళిని ప్రతిఫలాపేక్ష లేకుండా ఉద్ధరిస్తున్నాడో గణపతి నెత్తిన సూర్యుడు సూర్యకిరణాలు ఇతివృత్తంతో ఈ దేశం విశ్వ గురువుగా మారటానికి జరుగుతున్న ప్రయత్నాలకు సైనికుల వీరోచిత్వాలకు గణపతి అండగా ఉండాలని కోరుకుంటూ సమాజంలో దేశభక్తి పెంపొందించేలా తాము 19వ గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు కమిటీ తెలిపింది కావున భక్తులందరూ రేపు ప్రారంభమ య్యే గణపతి ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొని బాల భక్త గణేష్ ఉత్సవ కమిటీని ఆశీర్వదించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

# పరిటాల ఆంజనేయ స్వామి గుడిలో చోరీ





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల మండలం పరిటాల ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో అర్ధరాత్రి సమయంలో దక్షిణ ద్వారం పగలగొట్టుకుని లోపలకు ప్రవేశించిన దొంగలు. స్వామి వారి కిరీటం, మకర తోరణం తోపాటు మరికొన్ని వెండి వస్తువులు దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు. సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్న నందిగామ రూరల్ చవాన్ ఎస్సై విశ్వనాధ్ సిబ్బంది.

# మట్టి గణపతులను తయారు చేసిన మంత్రులు

### వినాయక చవితి ఉత్సవాలలో డీ జే లకు పర్మిషన్ ముఖ్యం

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పత్రాన్ని అందజేసిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులు







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం లో ఎకో ఫ్రెండ్లీ గణపతులు తయారీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ ఇప్పటికే చాలా మంది ప్రజలు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కలిగి ఉన్నారు అని, విజయవాడ నగరం లో ఇప్పటికే చాలా వరకు ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించుకున్నారు అని. సెంట్రల్ నియోజకవర్గంలో ప్రతీ రోజు అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు చైతన్యవంతం గా పర్యావరణ పరిరక్షణ కార్యక్ర మాల్లో పాల్గొంటున్నారు అని, ప్రభుత్వం కోట్లాది రూపాయలు పర్యావరణ పరిరక్షణ కోసం ఖర్చు చేసింది అని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు చట్టాలు కూడా రూపొందించింది అని, ప్రజలను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేసేందుకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు చేసిన కృషి వల్ల చాలావరకు పర్యావరణాన్ని పరిరక్షించు కున్నామని. ఇప్పుడు వినాయక చవితి పర్వతన్నాన్ని పురస్కరిం చుకొని వినాయకుడి విగ్రహాలు తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకం కూడా తగ్గించా లని దాని స్థానంలో మట్టి, వెదురు, ఇతర సహజ వస్తువుల తో తయారు చేసిన వస్తువుల వాడకం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని. దాన్ని ఇంకా పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉంది అని, ప్రజలు పూర్తిగా పర్యావరణ హితమైన వస్తువులను వాడేలా ప్రోత్సహిస్తున్నాం అని, ప్రజలు కూడా అధికారులకు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ఈ లక్ష్యాన్ని సాధించగలం అని తెలియజేశారు.

# మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో లయన్స్ మెంబర్ రామిరెడ్డి శ్రీధర్ సౌజన్యంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి వినాయ కుల ప్రతిమను పూజించటం ద్వారా పర్యావరణాన్ని కాపాడు కోవచ్చు అని తెలిపారు, అనంతరం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్ శిక్షణ తీసుకుంటున్న మహిళలను కలసి అభినందించారు.

# డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రత

### జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారుల ను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడి లోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను మంగవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారు లు, రాజకీయ పార్టీల ప్రతినిధు లతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాల ఏర్పాటును పరిశీ లించారు. అనంతరంపర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకా లకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటి కప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనర సింహం, వై రామయ్య( టీడీపీ), వై. ఆంజనేయరెడ్డి, (వైఎస్ఆర్‌సీపీ) కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ అధికారులు ఉన్నారు.

# స్త్రీ శక్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే సౌమ్య








**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నందు మంగళవారం నాడు స్త్రీ శక్తి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెదేపా అంగన్వాడీ, డ్వాక్రా సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత, నియోజకవర్గ పరిశీలకు లు బచ్చుల సుబ్రమణ్యం బోస్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. మొదటగా స్త్రీ%-%శిశు సంక్షేమశాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించి, అక్కడి మహిళలతో పరస్పర చర్చలు జరిపారు. అనంతరం మాట్లాడిన తంగిరాల సౌమ్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని వివరించారు. వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి 1000 రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నప్పటికీ, చంద్రన్న కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఒకేసారి 1000 రూపాయలు పెంచారని గుర్తుచేశారు. అలాగే "తల్లికి వందనం" పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ 15,000 రూపాయలు లభించేలా చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దని పేర్కొన్నారు. ఒక మైనారిటీ కుటుంబానికి చెందిన 14 మంది పిల్లలందరికీ తల్లికి వందనం పథకం ద్వారా సహాయం అందిందని ఉదాహరణగా చెప్పారు. డ్వాక్రా వ్యవస్థ ద్వారా కోటి మంది మహిళలకు శక్తివంతమైన వేదికను అందించిందీ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకువెళ్తున్నారని విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, చంద్రబాబు నాయుడు అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లుగా నడిపిస్తున్నారని కొనియాడారు. అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన విషయం గుర్తుచేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి ఫోటో సెషన్‌లో పాల్గొని వారిని అభినందించారు. నందిగామ పట్టణంలో జరిగిన ఈ స్త్రీ శక్తి కార్యక్రమం మహిళా శక్తి ప్రతిభను ప్రతిబింబించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయాన్ని కూడా చాటిచెప్పింది. స్త్రీ శక్తి కార్యక్రమ ములో చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అలానే కళాశాల విద్యార్థినులు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేస్తున్న విధానాన్ని కొనియాడారు. మొత్తం కార్యక్రమంలో సభ ప్రాగణంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు గ్యాస్ సిలిండర్ సూపర్ సిక్స్ హామీల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి, వివిధ హోదాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మహిళా కార్యదర్శి కల్పన నందిరాజు, విద్యార్థినులు, మహిళలు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం ఆధ్వర్యంలో సెమినార్




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలు మూలల నుండి పత్రికల ఎడిటర్స్ అండ్ పబ్లిషర్స్ విజయవాడ గాంధీనగర్ చాంబర్ ఆఫ్ మర్చంట్స్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని, పలువురు ఎడిటర్స్ వారి యొక్క అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రజాభూమి ఎడిటర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.
పత్రిక ఎడిటర్లందరూ కలిసి ఐకమత్యం కలిగి మన హక్కుల కోసం మనం పోరాడుదామని,
ఎంప్యానల్మెంట్ కోసం కూడా ఆలోచించి ప్రతి ఒక్కరు దానికోసం ముందడుగు వేద్దామని, కొంతకాలం పోతే పత్రిక మనుగడ కూడా ఏమీ ఉండదని, ప్రభుత్వం సర్క్యు లేషన్ ఎక్కువ చూపించమని అడుగుతుందని. దీనివల్ల జీఎస్టీ ప్రాబ్లం వచ్చి మన ఆస్తులు కూడా అమ్ముకోవాల్సి వస్తుందని ప్రతి ఒక్కరు ఆలోచించి ఎంప్యానల్మెంట్ కోసం పునరాలోచించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుల సంఘం అధ్యక్షుడు కోస్తాప్రభ ఎడిటర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ. మన హక్కు అక్రిడేషన్, ఎడిటర్లు అంతా ఐక్యమత్యం కలిగి ఉండాలని, ఎంప్యానెల్మెంట్ తో సంబంధం లేకుండా సరిపడా అక్రిడేషన్ ఇవ్వాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేట్ అక్రిడేషన్స్ హెడ్ క్వార్టర్ లో టూ ప్లస్ టు ఇవ్వాలని, మన యొక్క డిమాండ్లను సబ్ కమిటీకి కూడా సమర్పించి జీవో సవరించే వరకు పోరాడదాం అని దీని కొరకు ప్రతి ఒక్కరు మద్దతు కావాలని ప్రసాద్ కోరారు. సీమాంధ్ర కెరటం ఎడిటర్, అసోసియేషన్ కోశాధి కారి వి.రవి శేఖర్మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజా సమస్యలు ఎలా పరిష్కరిస్తున్నారో అదే విధంగా ఎడిటర్ల చిన్నచిన్న సమస్యలు కూడా ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో ఎడిటర్లు అంతా ఐక్యమత్యంతో ఒకే వేదిక పైకి వచ్చి పోరాటాలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, అమరావతి రాజధానిలో భూముల అమ్మకాలు, పోలవరం వంటి ప్రధాన సమస్యలు ఎత్తిచూపి ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. తదనంతరం రాష్ట్ర సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జేడీ కిరణ్ కుమార్ ను కలిసి జర్నలిస్టుల యొక్క డిమాండ్లను పరిష్కరించమని వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించి, కచ్చితంగా మీ సమస్యలను పరిష్కరిస్తామని, అధికారులు దృష్టికి తీసుకెళ్తా మని హామీ ఇచ్చారు.

# వైద్యం వికటించి చిన్నారి మృతి

# కుటుంబ సభ్యుల ఆందోళన



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ, సత్యనారాయణ పురంలోని నోరి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం వికటించి చిన్నారి మృతి. చిన్నారి షన్విత దేవి జలుబుతో 19 తేదీన హాస్పిటల్లో జాయిన్ అయింది. సుమారు 12 లక్షలరూపాయలు ట్రీట్మెంట్ చేస్తామని డాక్టర్లు తీసుకున్నారు. చిన్నారికి హార్ట్ ఎటాక్ వచ్చిందని డాక్టర్లు నిర్లక్ష్య సమాధానం. నోరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ఆందోళన. వైద్యం చేసిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్. హాస్పటల్ అయినా సీజ్ చేయాలి, డాక్టర్ వచ్చి మాకు సమాధానం చెప్పాలన్నారు. డాక్టర్ నోరి సూర్యనారాయణ పై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.



# నారాయణఖేడ్ నియోజకవర్గానికి మీరు చేసిన అభివృద్ధి ఏందో చెప్పాలి

## ఎమ్మెల్యే సంజీవరెడ్డికి సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గౌరవ భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాండాలను గ్రామపంచాయతీ గా చిన్న గ్రామాలను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి దక్కుతుంది. ఉదాహరణకు ఉమ్మడి కల్హేర్ మండలంలో ఇందిరానగర్, మహాదేవ్ పల్లి, ఖానాపూర్ (%ఖ%), మునిగేపల్లి, గ్రామాలలో నిర్మింపచేశారు. ఇంకా చాలా గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు మరియు కమ్యూనిటీ భవనాలను,నిర్మింపచేసాము.నేడు మీరు ప్రారంభించిన గ్రామపంచాయతీ భవనం గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు శాంక్షన్ చేయించి దాని పనులను ప్రారంభించారు దాని నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఈరోజు నిర్మించిన తర్వాత మీరు ప్రారంభం ఉత్సవంలో పాల్గొని అవాకులు చేవాకులు మాట్లాడుతున్నావు. మీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీవు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఏ ఒక్క



గ్రామపంచాయతీలో ఏ పని నిర్వహించారు మీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఏ గ్రామపంచాయతీకి 30 లక్షల నిధులను కేటాయించారు చెప్పాలి. మీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోలంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు సొంతగా వారి డబ్బులను ఖర్చు చేసి అప్పుల పాలు అయ్యి నేడు మీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మెకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మీరు మీ ముఖ్యమంత్రి తో మాట్లాడి గ్రామపంచాయతీ కార్యదర్శుల బాధలను తీర్చి, ప్రతిపక్ష నాయకుల మీద బురద జల్లే ప్రయత్నాలు ఆపి నిజాలు మాట్లాడడం మొదలుపెట్టండి ఎమ్మెల్యే మా ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి నిర్మాణం చేసిన భవనాలను ప్రారంభించి నీవు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదు నీకు దమ్ముంటే నీవు కొత్తగా అభివృద్ధి పనులను మంజూరు చేయించి చూపించాలి. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మరియు కరస్ గుత్తిలో 30 దావఖాన అప్ గ్రేట్ చేసి నిర్మించడము జరిగింది. అలాగే నిజాంపేట్ మండల కేంద్రము సిర్గాపూర్ మండల కేంద్రలో ఒక్క కోటి 50 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలను నిర్మించాము.

అలాగే నారాయణఖేడ్ పట్టణంలో 100 పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రం మరియు ఆక్సిజన్ ప్లాంట్, డయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేశాము

మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గానికి ఏ ఒక్క కొత్త పనులను ప్రారంభించారో చెప్పాలని నియోజకవర్గ ప్రజలు అడుగుతున్నారు. సమాధానం చెప్పాలి ఎమ్మెల్యే

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంనిజాంపేట్ మండల పరిధిలోని రామ్ రెడ్డి పేట్ గ్రామంలో ఈరోజు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకువెళ్లి పార్టీని బలపరిచి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క భవనాలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అవన్నీ ఇప్పుడు పనికి రాకుండా పోయాయని ప్రభుత్వ కార్యాలయాలు కానీ ప్రభుత్వ స్కూళ్లు కానీ ఆసుపత్రులను





కానీ ఏ ఒక్కటిని కూడా చిన్నచిన్న మరమ్మత్తులను కూడా చేయాని దుర్మార్గపు పాలనను గత ప్రభుత్వం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఒకటిన్నర సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండలం ఎంపీడీవో సంగ్రామ్, మండల ఏఈ,మరియు యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, లింగారెడ్డి,కృష్ణ మాజీ ఎంపిటీసీలు, రఘుపతి రెడ్డి, భూమేష్ మాజీ సర్పంచ్లు, మల్లేశం మాజీ ఎంపీపీ, జింకల వెంకటేశం,రాపర్తి రవి, శంకర్,శ్రీకాంత్,ప్రవీణ్ గౌడ్,సుదర్శన్, గ్రామ పెద్దలు, మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1, రాయికల్ రానున్న"పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ

## వృద్ధుల, వికలాంగుల, బీడీ కార్మికుల మహాగర్జన

### సన్నాహక సదస్సు విజయవంతం చేయండి దివ్యాంగుల జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఎల్ గోపాల్.

**రాయికల్ పట్టణం. ఆగస్టు 26.( రిపబ్లిక్ న్యూస్)**

రాయికల్ వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, జనరల్ సెక్రెటరీ పసుల గంగాధర్ ఆధ్వర్యంలో శివాజీ రెడ్డి గార్డెన్ లో ,వృద్ధులు వికలాంగులతో సమావేశం నిర్వహించి వృద్ధుల వికలాంగుల వితంతువుల చేయూత పింఛనుదారుల మరియు బీడీ కార్మికుల, "సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి గోపాలరావు హాజరై మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో సెప్టెంబర్ 1,న ఆసరా పెన్షన్లు పెంపు కొరకు రాయికల్ నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల వికలాంగు లతో సన్నాహక సమావేశం నిర్వహిస్తారని హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/- ,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 20, నెలలు గడుస్తున్న వృద్ధులను, వితంతులను, వికలాంగులను, ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల



ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10, లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జి.ఓ. ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4, శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం, ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, మండల ఇన్చార్జి నక్క సతీష్, కో ఇన్చార్జ్ పొడేటి సునీల్, మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్. రాయికల్ మండల దివ్యాంగ నాయకులు అధ్యక్షులు సామల ప్రసాద్. ఉపాధ్యక్షులు పసుల గంగాధర్. కార్యదర్శి చెంగలి మహేష్. పల్లికొండ సుధాకర్. గంగారం. తిరుపతి. రాజేందర్. రాజు. పద్మ. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపలిటి కార్యాలయంలో నేడు నారాయణ ఖేడ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వారికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని రక్షించడానికి ఎంతో తోడ్పడిన వాళ్లమవుతామని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని రక్షించాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, హనుమా%శీ%న్లు,రామకృష్ణ మాజీ కౌన్సిలర్లు,గోపి సెట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మట్టి గణపయ్యను పూజి దాం పర్యావరణాన్ని కాపాడుదాం









**శాంతిపురం ఆగస్టు 26 (రిపబ్లిక్ న్యూస్)**చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో కుప్పం నందు ఉచితంగా మట్టి గణనాథ విగ్రహాలను పంపిణీ చేశారు మట్టి విగ్రహాల వల్ల పర్యావరణము ఎలాంటి దెబ్బతిన్నదని ఆర్ . ఎన్. రామలింగం . గారి ఆధ్వర్యంలో(ఆర్. ఎన్. ఆర్) వారి సహకారంతో ఉచితంగా మట్టి విగ్రహాలను కుప్పం టౌన్ నందు పంపిణీ చేయడం జరిగింది చాలావరకు మట్టి గ్రహాలను ప్రజలు తీసుకొని వారు చేస్తున్న పనిని గొప్పగా పొగిడారు పర్యావరణం బాగుండాలనుకుంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారి వంతు వారు పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా చూడాలని వారు ప్రజలను కోరడం అయినది ఈ కార్యక్రమంలో రామలింగం వారి టీం

# లోక్ అదాలత్ కేసుల వచ్చే నెల 13వ పరిష్కారానికి సీఐ వెంకట్ రెడ్డి పిలుపు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27రిపబ్లిక్ న్యూస**





సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 13వ తేదీన కంగ్టి, కల్హేర్,సిల్గాపూర్ మండలం లో, నారాయణ్ ఖేడ్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని మంగళవారం తెలిపారు.ప్రజలు, వారి బంధువులపై ఉన్న ఏవైనా కేసులు రాజీ చేసుకునేందుకు ఇది ఒక మంచి అవకాశం.ఈ నెల 28 నుండి వచ్చే నెల 13 వరకు పోలీసు స్టేషన్ లేదా కోర్టుకు హాజరైతే, కేసులను పూర్తిగా కొట్టివేయడం జరుగుతుంది. యాక్సిడెంట్, కొట్లాట, చీటింగ్, భూతగాదాలు, చిన్న దొంగతనాలు వంటి అనేక రకాల కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు.

# అద్భుత జీవితం వెనుక కష్టాల కడలి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామానికి చెందిన గంగామణి పలువురికి ఆదర్శంగా నిలిచారు. వైవాహిక జీవితంలో ఎదురైన కష్టాలను అధిగమించి, పట్టుదలతో చదివి కానిస్టేబుల్గా ఉద్యోగం సాధించారు. అనంతరం పిల్లను బాగా చదివించి కుమారుడు నవీన్ చంద్రను ఎస్ఐగా, కూతురు శ్రీజను కానిస్టేబుల్ తీర్చిదిద్దారు. కుటుంబం మొత్తం పోలీస్ శాఖలో ఉండి ప్రజలకు సేవాలు అందిస్తున్నారు. మహిళా సమానత్వ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం.

# వేదాద్రి వేద పాఠశాలలో వస్త్రాలు అందించిన ఎన్ ఎస్ ఆర్ చారిటబుల్ సొసైటీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు26 (రిపబ్లిక్ న్యూస్)**







ఎన్ ఎస్ ఆర్ చారిటబుల్ సొసైటీ స్థాపనకు మార్గదర్శి అయిన స్వర్గీయ నందిరాజు శ్రీహరి రావు 13 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రకాష్ నందిరాజు, కోశాధికారి రాజా హనుమంతరావు లు వేదాద్రిలోని శ్రీ లక్ష్మీనరసింహ వేద పాఠశాల నందు వేద అధ్యాపకులకు విద్యార్థులకు వస్త్రాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో గోశాల వేద పాఠశాల నిర్వాహకులు చక్రపాణి, ట్రస్ట్ సెక్రటరీ నందిరాజు కల్పన, ఫస్ట్ అధ్యక్షులు నాగ లక్ష్మి దేవి, ట్రస్టు సభ్యులు సాయిమణి, జ్యోత్స్న, మేఘన, మూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రకాష్ నందిరాజు మాట్లాడుతూ నాన్న శ్రీహరి రావు స్ఫూర్తితో ఆగస్టు 30, 2023 న ఈ సంస్థ స్థాపించామని గత మూడు సంవత్సరాలుగా ఈ ట్రస్టు ద్వారా దాతల సౌజన్యంతో అనేక సేవ కార్యక్రమాలు చేశామని అలాగే మునుముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని దానికి దాతల సహకారం కావాలని కోరారు.

# అందోల్ నియోజకవర్గ విద్యా సంస్థల బలోపేతంపై సమీక్షా సమావేశం.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో విస్తృత చర్చ







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 27రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అందోల్ నియోజకవర్గంలోని విద్యా సంస్థల అభివృద్ధి, మౌలిక సదుపాయాల బలోపేతంపై మంగళవారం విస్తృత సమీక్ష నిర్వహించారు. అందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన ఈ సమావేశంలో, నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థల పరిస్థితులను సమీక్షించి, అవసరమైన వసతుల కల్పనపై ప్రిన్సిపాల్‌లు, అధికారులతో చర్చించారు.విద్యకు ప్రాధాన్యత %-% మౌలిక వసతుల బలోపేతంమంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు పునాదిగా నిలుస్తాయని, అందుకే ప్రతి విద్యాసంస్థలో అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో పుల్కల్, అందోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (%ఖ+దీఎ%), అందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ, శివ్వంపేట పాలిటెక్నిక్, సంగుపేటలో వ్యవసాయ పాలిటెక్నిక్ వంటి సంస్థల ప్రస్తుత పరిస్థితులు చర్చకు వచ్చాయి. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.ఆక్సాన్ పల్లి, పోతుల బొగుడ, బస్వాపూర్‌లోని మోడల్ స్కూళ్లు, అలాగే సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అందోల్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, సింగూర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లలోని సౌకర్యాల పరిస్థితులపై కూడా విస్తృత చర్చ జరిగింది. విద్యార్థులకు వసతి, ఆహారం, క్రీడా సదుపాయాల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు జారీ చేశారు.బుదేరా మహిళా డిగ్రీ %డ% పీజీ కళాశాల అభివృద్ధి.తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, బుదేరా విద్యాసంస్థ ప్రాధాన్యంపై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, హాస్టల్లో వసతి సదుపాయాల పెంపు, డార్మెటరీ సౌకర్యాలు, డైనింగ్ హాల్ విస్తరణ, నూతన కిచెన్ పరికరాలు, ల్యాబ్ సామగ్రి వంటి అవసరాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.